# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper.vishalabharati.com




శుక్రవారం, హైదరాబాద్ 25.10.2024 | 24 క్యారెట్లు 80,660.00 | కిలో వెండి 1,10,000.00 | 30°C | సంపుటి:3 సంచిక:05

www.vishalabharati.com




# ఎర్రబెల్లిపై ఈడీ ఫోకస్..!



## ఐఏఎస్ అమోయ్ కుమార్‌తో మాజీ మంత్రికి లింకులు

- విచారణలో వెలుగులోకి కీలక విషయాలు
- రంగారెడ్డి జిల్లాలో భూదాన్ భూముల అక్రమాలు
- నాటి కలెక్టర్‌గా ఉన్న అమోయ్ కుమార్ కీలక పాత్ర
- వందల కోట్ల విలువైన భూములు అక్రమంగా బదిలీ
- ఆధారాలు బయటపెట్టిన విజిలెన్స్ అధికారులు
- భూ మార్పిడిలో అక్రమ లావీదేవీలు జరిగినట్లు నిర్ధారణ
- కేసు నమోదు చేసి విచారిస్తున్న ఈడీ

“ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో వందల కోట్ల విలువైన ప్రభుత్వ, భూదాన్ భూములను ప్రైవేటు వ్యక్తులకు అక్రమంగా కట్టబెట్టిన విషయం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ విషయంలో నాటి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన ఐఏఎస్ అమోయ్ కుమార్ కీలక పాత్ర పోషించినట్లు విజిలెన్స్ అధికారులు ఆధారాలను బయటపెట్టారు. అయితే ఈ భూ మార్పిడికి సంబంధించి పెద్ద ఎత్తున అక్రమ నగదు లావాదేవీలు జరిగినట్లు ఈడీకి సమాచారం అందడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. బుధవారం నాడు దాదాపు 10 గంటల పాటు ఐఏఎస్ అమోయ్ కుమార్‌ను విచారించిన ఈడీ అధికారులు, గురువారం నాడు ఆయనను మరోసారి విచారించారు. ఈ సందర్భంగా ఈడీ అధికారులు అమోయ్‌కుమార్ నుంచి కీలక విషయాలు రాబట్టినట్లు తెలుస్తోంది.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఈడీ జాయింట్ డైరెక్టర్ రోహిత్ ఆనంద్ నేతృత్వంలోని స్పెషల్ టీమ్ అమోయ్ కుమార్‌ను ఈ భూ కేటాయింపుల్లో జరిగిన అవకతవకలపై విచారిస్తోంది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో అమోయ్ కుమార్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈడీ అధికారులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుపై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. భూదాన్ భూముల అక్రమ బదిలీ వ్యవహారంలో ఐఏఎస్ అమోయ్‌తో పాటు మాజీ మంత్రి ఎర్రబెల్లి కూడా చిక్కుకునే అవకాశం ఉందని రాష్ట్ర రాజకీయాల్లో చర్చ జరుగుతోంది.

**42 ఎకరాలు అక్రమంగా బదిలీ..**

ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఉన్నప్పుడు భూ బదలాయింపుల విషయంలో అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం మండలం నాగారంలో భూదాన్ భూముల వ్యవహారంలో అక్రమాలు జరిగినట్లు పలు ఫిర్యాదులు వచ్చాయి. రూ.వందల కోట్ల విలువైన 42 ఎకరాలను అక్రమంగా బదిలీ చేసినట్లు తెలుస్తోంది. సర్వే నంబర్ 181లో భూదాన్‌కు చెందిన 50 ఎకరాల భూమి నిషేధిత జాబితాలో ఉండేది. ఈ భూమి

..మిగతా 2 లో



## సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

- రూ.358 కోట్లు ఇవ్వాలని నిర్ణయం
- సింగరేణిపై డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష
- గతేడాది కన్నా రూ.50 కోట్లు అదనం
- నెల రోజుల్లోనే ఒక్కొక్కరికి రూ.3 లక్షలు చెల్లింపు

2 లో

## రాష్ట్ర ప్రభుత్వం సహకరించకున్నా నో ప్రాబ్లమ్

- యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ సేవలు పొడిగిస్తాం
- వరంగల్‌లో రూ.650 కోట్లతో రైల్ తయారీ ఫ్యాక్టరీ
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



2 లో



## భర్తల కోసం ధర్నా చేసిన భార్యలు

- ఏక్ స్టేట్.. ఏక్ పోలీస్ విధానం కావాలంటూ డిమాండ్
- బెటాలియన్ కానిస్టేబుళ్లకు సెలవులు ఇవ్వాలని డిమాండ్
- తమ భర్తలతో అడ్డమైన పనులు చేయిస్తున్నారని ఆగ్రహం

2 లో



## బెంగళూరులో ప్రత్యక్ష నరకం

- రోడ్ల మీదే కార్లు వదిలేసి వెళ్లిపోయిన టెక్కీలు
- భారీ వర్షా లతో తీవ్ర ఇబ్బందులు

2 లో



## ఉద్యోగులకు అండగా నేనున్నా

- ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు
- మీ సహాయ సహకారాలు అవసరం
- డీఏపై నేటి సాయంత్రంలోగా నిర్ణయం
- ఉద్యోగ సమస్యల పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీ
- ఉద్యోగ జేఏసీ ప్రతినిధులకు సీఎం రేవంత్ హామీ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో విధులు నిర్వహిస్తున్న ఏ ప్రభుత్వ ఉద్యోగికి కూడా అన్యాయం జరగకుండా, ప్రభుత్వం తరపున తాము అన్ని విధాల అండదండగా ఉంటామని సీఎం

..మిగతా 2 లో

## జైలుకెళ్లడానికి నేను రెడీ..

- ప్రజల కోసం ఎంత దూరమైనా వెళ్తా
- అందరి పేర్లు రాసుకుంటున్నా
- ఎవ్వడినీ వదిలిపెట్టను.. మిత్తితో సహా చెల్లిస్తా
- రేవంత్‌రెడ్డి అయ్యకు కూడా భయపడను
- హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ మోసం
- పత్రికే మద్దతు ధర కోసం కేంద్రంతో పోరాడతా
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2 లో




## కాంగ్రెస్ రెడ్ బుక్ రెడీ

- అక్రమార్కులపై చర్యలు తప్పవు
- బీఆర్ఎస్ హయంలో భారీ దోపిడీ
- సోషల్ మీడియాతో కేటీఆర్ రాజకీయం
- ప్రభుత్వంపై దుష్ప్రచారానికి ప్రత్యేక టీం
- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



2 లో



## వయసు నిర్ధారణకు ఆధార్ చెల్లదు

- స్కూలు సర్టిఫికెట్లే ప్రామాణికం
- సుప్రీంకోర్టు కీలక తీర్పు

2 లో

## కాళేశ్వరం ఆలోచన కేసీఆర్‌దే

- కథ, స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ మొత్తం ఆయనే
- ఆయన చెప్పేదాకా మాకేం తెలీదు
- ఉన్నత స్థాయిలో ఆదేశాలతోనే డీపీఆర్‌కు ఆమోదం
- వ్యాప్కోస్ సంస్థ చెప్పిన చోటే 3 బ్యారేజీల నిర్మాణం
- నీరు నిల్వ చేయమన్నది కూడా నాటి ప్రభుత్వ పెద్దలే
- కాళేశ్వరం కమిషన్‌విచారణలో సంచలన విషయాలు
- నిజాలే చెప్పాలని స్పష్టం చేసిన కమిషన్
- తప్పుడు సమాచారమిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక
- మొత్తం బయటపెట్టిన ఈఎన్సీ వెంకటేశ్వర్లు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన మేరకే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని, ప్రభుత్వాధినేత ఆదేశాల మేరకే మేడిగడ్డ ఆనకట్టలో నీరు నిల్వ చేసినట్లు మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు తెలిపారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గురువారం నాడు మరోసారి ఆయనను ప్రశ్నించింది. ఇప్పటికే ఓ దఫా విచారణ జరిపిన కమిషన్.. బుధవారం నుంచి రెండో దఫా విచారణ చేస్తోంది. ఈ క్రమంలోనే రెండోరోజు మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లును విచారించింది. తర్వాతి రోజు

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం, 25.10.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## వయసు నిర్ధారణకు ఆధార్ చెల్లదు

విశాలభారతి, నేషనల్ బ్యూరో:సుప్రీంకోర్టు ఆధార్ కార్డు విషయంలో కీలక తీర్పు ఇచ్చింది. వయసు నిర్ధారణకు ఆధార్ ప్రామాణికం కాదని పేర్కొంది. స్కూల్ రికార్డుల్లో ఉండే తేదీనే పరిగణలోకి తీసుకోవాలని పేర్కొంది. రోడ్డు ప్రమాదంలో బాధితుడికి పరిహారం మంజూరు చేసే వ్యవహారంలో విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యానించింది. ఇటీవల రోడ్డు ప్రమాదంలో బాధితులకు పరిహారం మంజూరు చేసే విషయంలో ఆధార్ కార్డును ఆమోదించిన పంజాబ్, హర్యానా హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టు కొట్టివేసింది. 2015లో రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి బంధువులు దాఖలు చేసిన అప్పీల్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. దానికి ముందు మరణించిన వ్యక్తికి పరిహారం ఇవ్వాలని రోహ్‌తక్ మోటార్ యాక్సిడెంట్ ట్రెబ్యునల్ తీర్పు ఇచ్చింది. ఆ తర్వాత ఈ వ్యవహారం హైకోర్టుకు చేరగా పరిహారాన్ని తగ్గించి ఆధార్ కార్డు ఆధారంగా వయస్సును నిర్ధారించి పరిహారం లెక్కించింది. అయితే, బాధితులు హైకోర్టు వయసును బట్టి పరిహారం లెక్కించిందని సుప్రీంకోర్టుకు వెళ్లారు. స్కూల్ రికార్డుల ఆధారంగా తని వయసు 45 ఏళ్లేనని కోర్టుకు విన్నవించారు. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం మోటార్ యాక్సిడెంట్ ట్రెబ్యునల్ తీర్పును సమర్థిస్తూ పుట్టిన తేదీని నిర్ధారించేందుకు ఆధార్ కార్డు అధికారిక ప్రూఫ్ కాదని వెల్లడించింది.



# ఉద్యోగులకు అండగా నేనున్నా

తరువాయి భాగం

రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాదులోని బంజారాహిల్స్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు బృందంతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని, సబ్ కమిటీ చైర్మన్‌గా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సభ్యులుగా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రత్యేక ఆహ్వానితులుగా కేశవరావు ఉంటారన్నారు. దీపావళి పండుగ తర్వాత అన్ని శాఖల వారీగా సబ్ కమిటీ సమావేశం నిర్వహిస్తుందన్నారు.

**డీఏలపై కీలక నిర్ణయం..**

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఎప్పుడూ ముందడుగు వేస్తుందని, డీఏల విషయంలో రేపటి సాయంత్రంలోగా ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటిస్తామని సీఎం చెప్పగా, ఉద్యోగ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఓవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, మరోవైపు అభివృద్ధి పథంలో నడిపించేందుకు తాము అహర్నిశలు కృషి చేస్తున్నామని, ఉద్యోగుల సహాయ సహకారాలు అవసరమన్నారు.

**దీపావళి తర్వాత సబ్ కమిటీ భేటీ..**

అలాగే ఉద్యోగుల సమస్యలైన హెల్త్ కార్డులు, పీఆర్సీ, సీపీఎస్ విధానంపై త్వరలోనే సబ్ కమిటీ సమావేశమై తుది నిర్ణయం ప్రకటిస్తుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను కూడా ఉద్యోగులు గమనించి, ప్రభుత్వానికి సహకరించాలని, సాధ్యమైనంత త్వరగా ఉద్యోగుల సమస్యలను ఒకొక్కటిగా పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎంతో సమావేశమైన ఉద్యోగ సంఘాలు.. సీఎం స్పందించిన తీరుపై సంతృప్తి వ్యక్తం చేసి, దీపావళి పండుగ తర్వాత సబ్ కమిటీతో తమ సమావేశమై ఉద్యోగుల సమస్యలపై పూర్తిస్థాయిలో చర్చిస్తామన్నారు. జీవో 317 పై మంత్రివర్గ ఉపసంఘం ఇప్పటికే సమర్పించిన నివేదికపై కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారని సీఎం భరోసానిచ్చారు.

**త్వరలో అన్ని సమస్యలకు పరిష్కారం..**

అంతేకాకుండా ఇటీవల ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడమే కాక, పలు ఉద్యోగాల భర్తీ కూడ చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని, తాను ఉద్యోగుల పక్షపాతిగా ఉంటూ త్వరలోనే అన్నీ సమస్యలకు పరిష్కారం చూపుతామని ఉద్యోగ సంఘాల నేతలకు సీఎం భరోసానిచ్చారు. ఈ సమావేశం 3 గంటల పాటు సాగగా, ప్రతి సమస్యను సీఎం రేవంత్ తెలుసుకొని, వాటి పరిష్కార మార్గాలపై కూడా సీఎం సమీక్షించారు.

# ఎర్రబెల్లిపై ఈడీ ఫోకస్..!

తరువాయి భాగం

తమదేనని.. ఆ భూమికి వారసురాలిని తానేనంటూ గతంలో ఖాదరున్నీసా బేగం అనే ముస్లిం మహిళ భూ మార్పిడికి దరఖాస్తు చేసుకుంది. అయితే ఎలాంటి విచారణ జరపకుండా 2021లో భూమిని ఆమె పేరున రిజిస్టర్ చేశారు అధికారులు. ఆ తర్వాత ఆ భూమిని ఈఐపీఎల్ కన్‌స్ట్రక్షన్‌కు అమ్మేశారు. అయితే.. ఇందులో అవకతవకలు, అక్రమం జరిగిందంటూ దస్తగిరి షరీఫ్ అనే వ్యక్తి రంగారెడ్డి జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపాలని కోరారు. కేసు నమోదు చేసి విచారణ జరపాలని మహేశ్వరం పోలీసులకు కోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీంతో మహేశ్వరం మండల మాజీ తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ ఆర్పీ జ్యోతితో పాటు ఈఐపీఎల్ కన్‌స్ట్రక్షన్ ఓనర్ కొండపల్లి శ్రీధర్ రెడ్డిపై పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు. దీనిపై విజిలెన్స్ అధికారులు విచారణ చేయగా.. సంచలన విషయాలు బయటకు వచ్చాయి. ఈ వ్యవహారంలో తహసీల్దార్ సహా పెద్ద నేతల హస్తం ఉందని.. అలాగే కొందరు జిల్లా అధికారుల హస్తం ఉందని విజిలెన్స్ అధికారులు తేల్చారు. పెద్ద మొత్తంలో డబ్బు చేతులు మారినట్లు గుర్తించారు.

**రంగంలోకి దిగిన ఈడీ**

మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో నమోదు అయిన కేసు ఆధారంగా ఈడీ రంగంలోకి దిగింది. దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో పేర్కొన్న భూముల వివరాలను ఈడీ అధికారులు సేకరించారు. భూ కేటాయింపుల ద్వారా జరిగిన ఆర్థిక లావాదేవీలు, కేటాయింపుల్లో జరిగిన అవకతవకలకు సంబంధించి డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి మరిన్ని విషయాలు లాగేందుకు అమోయ్ కుమార్‌ను ఈడీ అధికారులు విచారిస్తున్నారు. ఆయన వెనుక ఉన్న రాజకీయ నేతలెవరన్నది త్వరలోనే బయటపెట్టనున్నారు.

# సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

విశాలభారతి, స్టేట్‌బ్యూరో:

సింగరేణి కార్మికులకు సర్కారు తీపి కబురు చెప్పింది. దీపావళి బోనస్ కింద రూ.358 కోట్లను చెల్లించనున్నట్లు తెలిపింది. దీపావళి బోనస్‌గా పిలవబడే పీఎల్ఆర్ఎస్ (ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ స్కీమ్) బోనస్‌ను సింగరేణి కార్మికులకు శుక్రవారం చెల్లిస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈ మేరకు నిధులు విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరాంను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో సింగరేణిపై సమీక్ష సందర్భంగా భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం సమయానికి దీపావళి బోనస్ కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

**ఒక్కో కార్మికుడికి రూ.93,750**

దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750లు అందుకోనున్నారు. దీపావళి బోనస్ సంస్థలో పని చేస్తున్న దాదాపు 40,000 మంది కార్మికులకు వర్తిస్తుంది. జేబీసీసీఐ విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్‌ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలిచ్చారు. ఇటీవలే లాభాల వాటా కింద సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం అంటే రూ.796 కోట్లను కంపెనీ పంపిణీ చేసిందని సింగరేణి సీఎండీ బలరాం నాయక్ పేర్కొన్నారు.

# జైలుకెళ్లడానికి నేను రెడీ..



విశాలభారతి, ఆదిలాబాద్:

ప్రజల కోసం ఎందాకైనా పోరాడుతానని.. దాని కోసం జైలుకైనా వెళ్తానని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ప్రకటన చేశారు. రేవంత్ రెడ్డి అయ్యకు కూడా భయపడనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలే తిరగబడి ఉరికిచ్చి కొట్టే రోజులు తొందర్లోనే ఉన్నాయని తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మోసం చేస్తోందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఏమీ రాజు కాదని, చక్రవర్తి కాదని, ఆయనో చిట్టి నాయుడు అని, ఆఫ్ట్రాల్ ఆయనెంత అంటూ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కంటే మహా మహులతోనే కొట్లాడామని తెలిపారు. గురువారం ఆదిలాబాద్ లోని రామ్ లీలా మైదానంలో రైతన్నల కోసం బీఆర్ఎస్ పోరుబాట కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్ ఆదిలాబాద్ నుంచి కాంగ్రెస్‌పై తిరుగుబాటుకు సమర శంఖం పూరించామని తెలిపారు.

**ఎవ్వనికీ భయపడేది లేదు..**

'కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎక్కడికక్కడే పనులు అక్కడ ఆగిపోయాయి. ఆదిలాబాద్‌కు వచ్చేటప్పుడు డిచ్‌పల్లి దగ్గర పోలీసోళ్ల భార్యలు రోడ్డు మీద ధర్నాలు చేస్తున్నారు. 'కాంగ్రెస్ పాలనలో పోలీసోళ్ల కుటుంబాలను పోలీసోళ్లే గుంజుకుపోయే పరిస్థితి ఉంది. ఇక్కడి వస్తుంటే ఉట్నూరులో నీ మీద పెట్టారు. పోలీసులు నిన్ను అరెస్ట్ చేస్తారేమోనని జోగు రామన్న చెప్పారు. ప్రజల కోసం.. రైతుల కోసం జైలుకు పోతా. ఎవ్వని అయ్యకు భయపడేది లేదు' అని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజలే తిరగబడి కాంగ్రెసోళ్లను ఉరికిచ్చి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలిపారు.

**ధర్మంగా నడుచుకోవాలి..**

'ఆడబిడ్డలకు రూ.2,500 ఇస్తా అని అన్నాడు. మరి మహిళలు లైన్ కట్టి పోలీస్ కేసు పెడితే. రైతులు రైతు భరోసా ఇవ్వలేదని లైన్ కట్టి రైతులు పోలీస్ కేసు పెడితే. నిరుద్యోగులు 2 లక్షల ఉద్యోగాల కోసం కేసులు పెడితే ఒక్క కాంగ్రెసోడైనా మిగులుతాడా?' అని కేటీఆర్ వివరించారు. 'మేము పదేళ్లు ఉన్నాం. ఎప్పుడు ఇలాంటి పిచ్చి పనులు చేయలేదు' అని గుర్తుచేశారు. పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు న్యాయంగా, ధర్మంగా నడుచుకోవాలని హితవు పలికారు.

**పోలీసులకు హెచ్చరిక**

'ఎవరైనా ఎక్కువ చేస్తే పేర్లు రాసి పెట్టుకోండి మిత్తితో ఇస్తాం. పెద్ద పెద్దోళ్లను చూసినం. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబుతోనే కొట్లాడినం. ఈ చిట్టి నాయుడు ఎంత? వీడిని చూసి మనం భయపడాల్నా?' అని కేటీఆర్ పేర్కొన్నారు. 'ప్రభుత్వ అధికారుల విషయంలో మళ్లీ చెబుతున్నా! చట్టం ప్రకారం నడుచుకోండి. లేదంటే మేము అధికారంలోకి వచ్చాక మిత్తితో సహా చెల్లిస్తాం' అని కేటీఆర్ హెచ్చరించారు. 'హైడ్రా పేరుతో హైదరాబాద్‌లో 2 వేల ఇళ్లు కూలగొట్టేందుకు వెళ్లారు. ఇళ్లు కూలగొడతా అంటే ఒక పెద్దమనిషి ఒక మాట అన్నందుకు ఒకాయనను జైల్లో పెడతారంటా. వంద రోజుల్లో అన్ని చేస్తా అన్నా లుచ్చాగాళ్లను జైల్లో పెట్టాల్నా, పేద ప్రజలను జైల్లో పెట్టాల్నా?' అని కేటీఆర్ ప్రశ్నించారు. గరీబులు, రైతులు, విద్యార్థులు, నా మీద కేసులు పెడతా అంటే ఊరుకునే వాళ్లు ఎవరు లేరని పేర్కొన్నారు.

**గుజరాత్‌కో న్యాయం తెలంగాణకో న్యాయమా..?**

గుజరాత్ లో పత్తికి మద్దతు ధర ఇచ్చినట్టే తెలంగాణ రాష్ట్రంలో కూడా పండించిన పత్తికి మద్దతు ధర ఇవ్వాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. పత్తికి మద్దతు ధర ఇవ్వకపోతే స్థానికంగా ఉన్న బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే వెంట పడతామని, వదిలిపెట్టేది లేదని తేల్చి చెప్పారు. ఇక రైతుల సంక్షేమాన్ని మరచిపోయిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేదాకా వెనకడుగు వేసే ప్రసక్తే లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బిజెపి రెండు ఒకటేనని, ఒకరిని మించిన ఒకరు మోసగాళ్లని కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గుజరాత్‌లో పత్తి పండించే రైతు రైతు కానీ ఆదిలాబాద్‌లో పత్తి పండించే రైతు రైతు కాదా అంటూ ప్రశ్నించారు .గుజరాత్ లో ఇచ్చినట్టు తెలంగాణలో కూడా పత్తికి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒకవేళ అలా మద్దతు ధర ఇవ్వకపోతే బీజేపీ ఎంపీ ఎమ్మెల్యేల వెంటపడతామని కేటీఆర్ తేల్చి చెప్పారు.

**అందరికీ మిత్తితో సహా చెల్లిస్తా..**

చట్టాన్ని అతిక్రమించి కాంగ్రెస్ కార్యకర్తల్లా పనిచేస్తున్న పోలీసులకు, ప్రభుత్వ అధికారులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. అందరి పేర్లు రాసుకుంటున్నాం.. మిత్తితో సహా చెల్లిస్తాం. రాష్ట్రంలో చట్టాన్ని అతిక్రమించి కొందరు ప్రభుత్వ అధికారులు, పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల మాదిరిగా పని చేస్తున్నారని పేర్కొని కేటీఆర్ వారికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. అందరి పేర్లు రాసుకుంటున్నామని, మిత్తితో సహా చెల్లిస్తామని ఏ ఒక్కరిని వదిలిపెట్టేది లేదని కేటీఆర్ హెచ్చరికలు జారీ చేశారు.

# కాంగ్రెస్ రెడ్ బుక్ రెడీ

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఆంధ్రాలో టీడీపీ తరహాలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రెడ్ బుక్ ఓపెన్ చేయనున్నట్లు తెలుస్తోంది. దీనిపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ క్లారిటీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయంలో అధికార దుర్వినియోగం చేసిన వారిపై త్వరలోనే రెడ్ బుక్ ఓపెన్ చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ రైతులను నిలువున మోసం చేశారని కేవలం ఎలక్షన్లు వచ్చినప్పుడే శాంపిల్‌గా దళితబంధు, రైతుబంధు ఇచ్చి ఓట్లు దండుకున్నారు తప్ప చేసింది ఏమీ లేదన్నారు. 'కేంద్రం నల్ల చట్టాలను తెచ్చి వ్యతిరేకించిన రైతులను ఇష్టం వచ్చినట్లు కొట్టారు. అప్పుడు బీఆర్ఎస్ పోరు బాట ఎందుకు చేయలేదు. ఎందుకు బీజేపీని ప్రశ్నించలేదన్నారు. కేటీఆర్‌కు సీఎం కుర్చీ గురించి మాట్లాడేందుకు అర్హత లేదని మండిపడ్డారు.

**సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం..**

ప్రతిపక్షాలు వాస్తవాలకు దగ్గరగా మాట్లాడాలని.. దుష్ప్రచారం చేయడం తగదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పది నెలల్లో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. కేటీఆర్ బయటి దేశాల నుంచి సోషల్ మీడియాకు కోట్లను ఖర్చు పెట్టి నడిపిస్తున్నడని.. అది మాకు ఛేజింగ్ లాగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షపాతిగా గుర్తింపు పొందిందని, హైడ్రా పేరుతో పేదల గృహాలను కూల్చివేస్తున్నట్లు బీఆర్ఎస్ ప్రచారం చేయడం తగదన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ అధ్వర్యంలో దుబాయ్ కేంద్రంగా సోషల్ మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు గుప్పిస్తున్నారని, సోషల్ మీడియాలో వచ్చే విమర్శలను ప్రజలు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చేందుకు ప్రత్యేక టీంను ఏర్పాటు చేసుకొని కేటీఆర్ దుష్ప్రచారం చేస్తున్నట్లు తనకు తెలిసిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాల పట్ల బీఆర్ఎస్ సానుకూలంగా స్పందించాలన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజారంజక పాలన సాగుతుందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

# బెంగళూరులో ప్రత్యక్ష నరకం

- రోడ్ల మీదే కార్లు వదిలేసి వెళ్లిపోయిన టెక్కీలు
- భారీ వర్షా లతో తీవ్ర ఇబ్బందులు

విశాలభారతి, నేషనల్ న్యూస్:

గత కొద్ది రోజులుగా బెంగళూరులో కురుస్తున్న ఎడతెరపి వర్షాలు వాహనదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. రోజూ కిలో మీటర్ల మేర ట్రాఫిక్ జామ్ కావడంతో రోడ్ల మీదే ప్రత్యక్ష నరకం చూస్తున్నారు. గురువారం నాడు కురిసిన భారీ వర్షాలు బెంగళూరు వాసులకు ప్రత్యక్ష నరకం చూపించాయి. నగరంలో ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. టెక్ సంస్థల నుంచి ఉద్యోగులు బయటకు వచ్చే సమయంలో ఈ ట్రాఫిక్ జాయ్ ఏర్పడ్డంతో గంటల తరబడి వాహనదారులు రోడ్ల మీదే నిలిచిపోయారు. ఎంతకీ ట్రాఫిక్ క్లియర్ కాకపోవడంతో చాలా మంది టెక్కీలు తమ కార్లను రోడ్లమీదే వదిలేసి వెళ్లిపోయారు. గత వారం రోజులుగా బెంగళూరులో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. చాలా ప్రాంతాలు జలమయంగా మారిపోయాయి. పలు కాలనీలు నీట మునిగాయి. సిటీలోని చాలా రోడ్లు నదులను తలపిస్తున్నాయి. చాలా ప్రాంతాల్లో కార్లు, ఇతర వాహనాలు నీళ్లలో మునిగిపోయి. వరదల్లోనే నగర వాసులు రాకపోకలు కొనసాగిస్తున్నారు. సహాయక బృందాలు రంగంలోకి దిగి నీటిని తొలగించే ప్రయత్నాలు చేస్తున్నాయి. మరోవైపు భారీ వర్షాల ధాటికి ఇప్పటి వరకు సుమారు 8 మంది చనిపోయినట్లు తెలుస్తోంది. ఇళ్లలోకి నీళ్లు రావడంతో చాలా మంది ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

# కాళేశ్వరం ఆలోచన కేసీఆర్‌దే

తరువాయి భాగం

కూడా విచారణకు హాజరు కావాలని స్పష్టం చేసింది. వెంకటేశ్వర్లును రెండు విడుతలుగా విచారించిన కమిషన్, వందకు పైగా కీలక ప్రశ్నలు వేసింది. ఈ క్రమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేరును పలుమార్లు ప్రస్తావించారు వెంకటేశ్వర్లు.

**ప్రభుత్వ పెద్దలు చెప్పిందే చేశాం..**

కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్ తయారీ నిర్ణయం ఎప్పుడు, ఎవరు తీసుకున్నారని కమిషన్ వేసిన ప్రశ్నకు.. 2016 జనవరిలో అప్పటి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారుల సమీక్షలో నిర్ణయం జరిగిందని వెంకటేశ్వర్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఆలోచన అప్పటి ముఖ్యమంత్రిదేనని, సమీక్షకు పిలిచే వరకు తమకు ఎలాంటి సమాచారం లేదని అన్నారు. డీపీఆర్‌ను కేంద్ర జలసంఘం ఆమోదం పొందిన తర్వాత మార్పులు జరిగాయా అని జస్టిస్ ప్రశ్నించారు. నిర్మాణ ప్రాంత పరిస్థితి ఆధారంగా కేంద్ర జలసంఘం ఆమోదం పొందిన తర్వాత డీపీఆర్‌లో మార్పులు జరిగాయని వెంకటేశ్వర్లు తెలిపారు. ఉన్నతస్థాయి కమిటీ ఆదేశాల మేరకే మార్పులు జరిగాయని చెప్పారు.

# రాష్ట్ర ప్రభుత్వం సహకరించకున్నా నో ప్రాబ్లమ్

విజయభారతి, స్టేట్ బ్యూరో:

ఎంఎంటీఎస్ సర్వీసుల పొడిగింపుపై కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సహకరించకున్నా యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ సేవలను పొడిగిస్తామని వెల్లడించారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే పరిధి దాదాపుగాలో 90 శాతం మేర రైల్వే లైన్ల విద్యుదీకరణ పూర్తి అయ్యిందని వివరించారు. అంతకుముందు దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్‌తో తెలంగాణ ఎంపీలు సమావేశమయ్యారు. అనంతరం రైల్ నిలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తున్నామన్న కేంద్రమంత్రి, వరంగల్‌లో రూ.650 కోట్లతో రైల్ తయారీ కేంద్రాన్ని నెలకొల్పుతున్నామన్నారు. మునుపెన్నడూ లేని రీతిలో దక్షిణ మధ్య రైల్వే బడ్జెట్‌ను పెంచామని చెప్పుకొచ్చారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పనులు సైతం జోరుగా సాగుతున్నాయన్నారు.

# భర్తల కోసం ధర్నా చేసిన భార్యలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణలో పోలీస్ కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు రోడ్డెక్కారు. బెటాలియన్ కానిస్టేబుళ్లుగా పని చేస్తున్న భర్తల కోసం భార్యలు ధర్నాకు దిగారు. తెలంగాణ వ్యాప్తంగా పలు నగరాల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. టీజీఎస్పీ హఠావో.. ఏక్ పోలీస్ బనావో అంటూ నినాదాలు చేశారు. కర్ణాటక రాష్ట్రంలో ఉన్న పోలీస్ విధానాలను తెలంగాణలోనూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. 8 గంటలకు మించి బెటాలియన్ కానిస్టేబుళ్లకు డ్యూటీ వేస్తుండటాన్ని నిరసిస్తూ ధర్నాకు దిగారు.

**వెట్టి చాకిరీ చేయిస్తారా..?**

నెలలో నాలుగు రోజులు మాత్రమే సెలవు ఇస్తే ఎలా అంటూ ప్రశ్నించారు. తమ భర్తలతో కూలీ పనులు, చెత్త ఏరే పనులు, మట్టి పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. కానిస్టేబుళ్లతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని వాపోయారు. తరచూ పోస్టింగులు మారుస్తూ ఉండటంతో పిల్లల చదువులకు ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. తమ సమస్యలు పరిష్కారించాలని కానిస్టేబుళ్ల సతీమణులు ధర్నాకు దిగారు. డిచ్‌పల్లి, హాజీపూర్, సిరిసిల్లలో ఆందోళన చేసిన కానిస్టేబుళ్ల భార్యలు, కుటుంబ సభ్యులను పోలీసులు అరెస్ట్ చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. డిచ్‌పల్లిలోని 7వ బెటాలియన్ ఎదుట ఆందోళన చేస్తున్న కానిస్టేబుళ్ల భార్యల ధర్నా చూసి.. అదే మార్గంలో వెళ్తున్న మాజీ మంత్రి కేటీఆర్ ఆగారు. ఆందోళనకారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా.. వారి ధర్నాకు మద్దతు తెలిపారు.




# పంచాయతీ కార్యదర్శి అవినీతి దాహానికి.. ఒకరు ఆత్మహత్యాయత్నం

- ఆరు నెలలుగా "ఆస్తి ధ్రువీకరణ పత్రాల" కోసం పంచాయతీ కార్యదర్శి చుట్టు ప్రదక్షిణలు
- రూ.60వేలు లంచం అడిగిన పంచాయతీ కార్యదర్శి జోష్ణ
- ఇచ్చుకోలేక మనస్తాపంతో కార్యదర్శి ఎదుటే పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ ముక్కరీ మధుసూదన్




ఇబ్రహీంపట్నం,విశాలభారతి:

యాచారం మండలంలోనీ చౌదరి పల్లి గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి జోష్ణ అవినీతి దాహానికి ఒకరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. చౌదర్ పల్లి గ్రామానికి చెందిన ముక్కరి మధు సుధన్ ముదిరాజ్ (40) తనకున్న ఇల్లుపై లోను తీసుకోవడం కోసం బ్యాంక్ అధికారులు ఆస్తి ధ్రువీకరణ పత్రం కావాలని అడిగారు. దీంతో మధుసూదన్ ఆస్తి ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి జోష్ణ కి విన్నవించాడు. పంచాయతీ కార్యదర్శి జోష్ణ రూ. 60 వేలు లంచం అడిగినట్టు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. అంత ఇచ్చుకోలేమని మధుసూధన్ చెప్పగా ఆస్తి ధ్రువీకరణ పత్రం ఇవ్వనని సెక్రటరీ కరాఖండిగా చెప్పింది. ఆరు నెలలుగా పంచాయతీ కార్యాలయం చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోయింది. గురువారం మధుసూదన్ గ్రామ కార్యదర్శి జోష్ణ వద్దకు వెళ్లి ఆస్తి ధ్రువీకరణ పత్రాన్ని ఇవ్వమని మరోమారు అడగగా "చస్తే చావు నేను ఇవ్వను" అని అనడంతో మనస్తాపానికి గురైన మధుసూధన్ తనతో పాటుగా తెచ్చుకున్న పురుగులమందు డబ్బా ఆమె చూస్తుండగానే పురుగుల మందు తాగి కుప్పకూలాడు. హుటాహుటిన గ్రామ పంచాయతీ సిబ్బంది హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. బాధితుని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఇలాంటి కార్యదర్శి పై ఉన్నంత స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కల్వకుర్తి, విశాల భారతి



మాజీ కౌన్సిలర్, కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు శ్రీకాంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి నూతన కమిషనర్ ఇలంబరితిని కలిసిన కార్పొరేటర్ పుష్ప

పటాన్ చెరు,విశాలభారతి





జిహెచ్ఎంసి నూతన కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఇలంబరతి ని రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ గురువారం కలిశారు. నగరంలోని జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజన్ పరిధిలోని ప్రధాన సమస్యలను వివరించారు. మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, థీమ్ పార్క్, మీట్ మార్కెట్, రాయసముద్రం చెరువు సుందరీకరణ, హిందూ స్మశానవాటికలో అభివృద్ధితో పాటు డివిషన్ పరిధిలో సీసీ రోడ్డుల కొంసం ప్రతిపాదనలు అందజేశారు. కమీషనర్ సానుకూలంగా స్పందించి విడతల వారీగా నిధులు మంజూరు చేస్తానని, త్వరలోనే అన్ని విభాగం అధికారులతో కలిసి డివిజన్ లో పర్యటిస్తానని అని హామీ ఇచ్చినట్టు కార్పొరేటర్ పుష్ప తెలిపారు.

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపు లైన్ పనులకు నిధులు ఇవ్వండి..**

ఖైరతాబాద్ లో ఉన్న జలమండలి కార్యాలయంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని కార్పొరేటర్ పుష్ప నగేష్ గురువారం కలిశారు. రామచంద్రపురం డివిజన్ లోని సాయి జ్యోతి నగర్, శ్రీనివాస్ నగర్, మల్లికార్జున నగర్, మయూరి నగర్, శ్రీ సాయి నగర్, కాకతీయ నగర్, అశోక్ నగర్, జ్యోతి నగర్, కానుకుంటలో తీవ్రమైన సీవరేజ్ సమస్య ఉన్నదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనుల కోసం రూ 5.08 కోట్ల నిధుల మంజూరు మంజూరు చేయాలని వినతపత్రం అందించారు. జలమండలి ఎండి అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, విడతల వారీగా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని కార్పొరేటర్ పుష్ప తెలిపారు.




# ఒకే దేశం ఒకే ఎన్నిక భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి

సూర్యాపేట, విశాల భారతి

ఒకే దేశం ఒకే ఎన్నిక జమిలి రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి విమర్శించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట్ నరసింహా రెడ్డి భవన్ లో జరిగిన సూర్యాపేట రూరల్, సూర్యాపేట త్రీ టౌన్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలు ఏకకాలంలో ఎన్నికలు జరగాలని రామనాథ్ కోవింద్ కమిటీ సిఫార్సులను కేంద్ర క్యాబినెట్ ఆమోదించడం దారుణం అని, ఒకే దేశం ఒకే ఎన్నిక అన్నది ఆర్ఎస్ఎస్ బిజెపిల మానస పుత్రిక అని, ఒకే నాయకుడు సారథ్యంలో ఉండే ఒకే దేశం ఒకే మతం ఒకే భాష ఒకే సంస్కృతి ఒకే నాయకుడు అన్న నినాదానికి ఇది దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే జమిలి ఎన్నికలు జరిపితే రాజ్యాంగం రెండో మౌలిక పునాదులైన ప్రజాస్వామ్య సమైక్య విధానాలకు విఘాతం కలుగుతుందని విమర్శించారు. చెరుకు సత్యం అధ్యక్షతన జరిగిన సూర్యాపేట త్రీ టౌన్, సూర్యాపేట రూరల్ మండలం మహాసభల నివేదికల ఆమోద సమావేశానికి సూర్యాపేట త్రీ టౌన్ కార్యదర్శి మేకన బోయిన శేఖర్, సూర్యాపేట రూరల్ కార్యదర్శి మారం చంద్రారెడ్డి, మండల కమిటీ సభ్యులు మందడి రామ్ రెడ్డి, పందిరి సత్యనారాయణ రెడ్డి, చిట్లేంకి యాదగిరి, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి, తీగ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# తలకొండపల్లి కడ్తాల్ రోడ్డు పనులు పూర్తి చేయాలి

- మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి, విశాల భారతి

కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని తలకొండపల్లి కడ్తాల్ ప్రధాన రహదారిని వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ సంబంధిత శాఖ అధికారులను కోరారు. ప్రాంతంలో భారీగా రోడ్డు మరమ్మత్తులకు గురైందని నిత్యం వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారారు తప్ప వ్యవస్థలో మార్పులు జరగలేదని, పల్లెలోని ప్రజలు బాగుపడలేదని, సంవత్సరం కావస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉందని అన్నారు. ఏళ్లు గడుస్తున్న తలకొండపల్లి కడ్తాల్ రోడ్డుకు మోక్షం కలగడం లేదని ఉప్పల వెంకటేష్ ఆరోపించారు. ఈ రోడ్డు మార్గంలో రోజుకు కొన్ని వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు జరుగుతున్న ప్రస్తుత రాజకీయ నాయకులకు, ప్రజా ప్రతినిధులు, అధికారులు గానీ ఈ అడవి మార్గంలో ఉన్నటువంటి రోడ్డుని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. గతంలో పలుమార్లు ఈ రోడ్డు సమస్యపై ప్రజా ప్రతినిధుల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం శూన్యమని, తక్షణమే తలకొండపల్లి నుండి కడ్తాల్ వెళ్లే మార్గంలోని అడవి రోడ్డుని బీటీ రోడ్డు వేసి పెండింగ్ లోని పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.



# మార్చాలలో ఘనంగా గ్యార్మి షరీఫ్ పండుగ

కల్వకుర్తి, విశాల భారతి

మండల పరిధిలోని మార్చాల గ్రామంలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో గ్యార్మి షరీఫ్ పండుగ నిర్వహించారు. కుల మతాలకతీతంగా గ్యార్మీ పండుగ జరుపుకోవడం సంతోషకరమైన విషయమని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దేశం అల్వాల్ రెడ్డి, వట్టేపు కృష్ణయ్య, సునీత వెంకట్ రెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ నిజాముద్దీన్, రైతు సమన్వయ మాజీ అధ్యక్షుడు తలసాని కృష్ణారెడ్డి, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఖజమైనోద్దీన్, తాజుద్దీన్, దస్తగిరి, నిజాం సర్కార్, జహంగీర్, ఖాదర్, షరీఫ్, మాజీ వార్డు సభ్యులు సుధాకర్ రెడ్డి, గౌసుద్దీన్, దున్న భాస్కర్, సిద్ధిఖీ,ఖాజా, ఆంజాద్ అలి, నామని రామకృష్ణ, రహీమ్, యాకూబ్, సలీం, భాస్కర్ రెడ్డి, అబ్జాల్, జహంగీర్, జామల్, మహబూబ్, అబ్దుల్లా పాల్గొన్నారు.

# ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం

ఆమనగల్లు, విశాల భారతి :



ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానంగా పని చేస్తోందని అమనగల్లు ఎస్ఐ వెంకటేష్ చెప్పారు. నేరాల అదుపులో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఎక్కడ ఏ సంఘటన జరిగినా వెంటనే నిజానిజాలు తెలుసుకునేందుకు పోలీసులకు సీసీ కెమెరాలు సాయమందిస్తున్నాయి. అమనగల్లు మున్సిపాలిటీలోని జాతీయ రహదారిపై ప్రమాదల పటిష్ట నిఘాకు సిసి కెమెరాలు అమర్చారు. జాతీయ రహదారిపై సీసీ కెమెరాలు మండలానికి ప్రవేశం మొదలు ముగింపు వరకు జాతీయ రహదారిపై కెమెరాలు అమర్చారు. రహదారిపై మొత్తం 12 కెమెరాలతో ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రదేశాలు, రహదారిపై కెమెరాలను బిగించారు. 4ఎంపీ 80మీటర్ల సామర్థ్యం గల సీసీ కెమెరాలు ఏర్పాటుతో పోలీస్ స్టేషన్‌లో వాటి దృశ్యాలు నిక్షిప్తం అయ్యేలా ( వీడియో రికార్డింగ్) ఏర్పాటు చేశారు. రహదారిపై రోడ్డు ప్రమాదాలు, ఇతరత్రా సంఘటనలు చోటు చేసుకొంటే త్వరితగతిన పుటేజీల పరిశీలనతో చేధించడానికి సిద్ధం చేశారు. దీంతో జాతీయ రహదారి అంతా అణువణువు నిఘా నేత్రాల వలయంలో ఉంది. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేసేందుకు పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేకంగా మానిటరింగ్ టీవీలను ఏర్పాటు చేసి నిత్యం ఎస్సై వాటిని పరిశీలిస్తున్నారు.




# విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

- ఎల్ఎన్ రెడ్డి

ఆమనగల్లు, విశాల భారతి :

జాతీయ స్కూల్ గేమ్స్ సమాఖ్య రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో 68వ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ను గురువారం కడ్తాల్ మండల కేంద్రంలో మండల విద్యాధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు,స్థానిక సీఐ శివప్రసాద్,మాజీ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మి నర్సింహా రెడ్డి మాట్లాడుతూ 68వ ఎస్ జిఎఫ్ఐ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నీకి కడ్తాల మండల కేంద్రం ఆతిథ్యం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని, ఈ టోర్నీలో పాల్గొనబోయే రంగారెడ్డి జిల్లా 27 మండలాలకు చెందిన వివిధ పాఠశాలల అండర్ 14, 17 విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని తద్వారా భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు మెరుగుగా ఉంటాయని.. విద్యార్థుల క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడానికి ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుండి విద్య, క్రీడలలో నైపుణ్యాన్ని ప్రదర్శించే విద్యార్థులకు తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జంగయ్య, బటర్ఫ్లై పాఠశాల ప్రిన్సిపల్ సంజీవ్, పీఈటీలు భీముడు, చంద్రమోహన్ ఉపాధ్యాయులు మల్లయ్య, వివిధ మండలాల పిఈటిలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన డోర్నకల్ ఎమ్మెల్యే

నర్సింహులపేట, విశాలభారతి :

మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల సొమ్మును కొన్ని వేల కోట్లు ప్రజాధనాన్ని దారి మళ్లించి పది సంవత్సరాలు దోచుకొని బంగారు తెలంగాణని అప్పుల తెలంగాణగా మిగిల్చి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లుతుంది అయినా పేద బడుగు బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను ఒక్కొక్కటిగా ప్రజా పాలనలో తీసుకొస్తానికి ప్రయత్నిస్తుంది ఎన్నికలలో ఇచ్చిన ఆరు హామీలు అమలులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతన్నలకు రుణమాఫీలు మరియు ఉచిత గ్యాస్ త్వరలో ఇందిరమ్మ ఇల్లులు కూడా ప్రజా పాలనలో తీసుకొస్తాము కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దృష్టి మళ్లించినట్టు పేదల కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుందని శాఖలు వారీగా అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రజలకు భరోసాని ఇస్తూ మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించి 53 కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింహులపేట తాసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో మాధవి, ఎంపీ ఓ యాకయ్య ఏవో వినయ్, ఎస్సై సురేష్ అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనకుల రమేష్, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణలు చెప్పాలి

- అడవిదేవులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ రథసారథి రమావత్ బాలు నాయక్

అడవిదేవులపల్లి, విశాలభారతి:

తుంగతుర్తి బిఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పైన చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, వెంటనే మంత్రి కి బహిరంగ క్షమాపణ లు చెప్పాలని ఈ సందర్భంగా గురువారం బాలు నాయక్ మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాజకీయాల్లో ఎంతోమందిని నాయకులను తయారు చేసిన గొప్ప వ్యక్తిని మాజీ ఎమ్మెల్యే తమ స్థాయి ని మరిచి అనుచిత వ్యాఖ్యలు చెయడం సరికాదన్నారు. మాజీ ఎమ్మెల్యే అక్రమంగా సంపాదించిన ఆస్తులతో అహంకారమైన వైఖరిని అవలంబిస్తూ ఇష్టానుసారంగా మాట్లాడితే పెద్ద నాయకులం అనుకోవడం ఆయన అజ్ఞానానికి పరాకాష్ట అన్నారు. మంత్రి కోమటిరెడ్డి పై మాట్లాడేటప్పుడు నోరు అందుబాటులో పెట్టుకోవాలని నోరు ఉంది కదా అని ఏది పడితే అది మాట్లాడితే అంతకు అంత బుద్ధి చెప్పక తప్పదన్నారు. ప్రజా సేవలో నిమగ్నమై తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవి త్యాగం చేసి ప్రజల అభివృద్ధి కోసం ముందుకు వెళుతున్న మంత్రి కోమటిరెడ్డి పై బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని దారంగి క్షమాపణలు చెప్పకపోతే ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
25.10.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## బోడుప్పల్ అభివృద్ధిలో అజయ్ యాదవ్ మార్క్

- HMDA నిధులు రూ.11) కోట్లతో టెండర్లు- త్వరలోనే పనులకు శ్రీకారం
- హర్షం వ్యక్తం చేస్తున్న నగర వాసులు.



**బోడుప్పల్ ,విశాలభారతి:**

బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కృషి ఫలితంగా నగరం లోని చెరువులకు మహర్దశ రానుంది. ఇక బోడుప్పల్ చెరువుల రూపురేఖలు పూర్తిగా మారిపోయి పునర్ వైభవం సంతరించుకోనున్నాయి...బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అతి తక్కువ కాలంలోనే చెరువుల సుందరీకరణ కోసం HMDA నిధులు మంజూరు అయ్యేలా చోరవ తీసుకుని బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని సుద్ధకుంట, రా చెరువు, అల్మాస్ కుంటా చెరువులను సుందరీకరించే ప్రక్రియలో భాగంగా మొదటి దశ పనుల్లో భాగంగా ట్రాక్ నిర్మాణం కోసం రూ 11 కోట్ల నిధులతో టెండర్లు పిలవడం జరిగింది. టెండర్ ప్రక్రియ పూర్తి కాగానే ట్రాక్ నిర్మాణం పూర్తి చేసిన అనంతరం రెండో దశ పనులు కూడా పూర్తి అయ్యేందుకు కృషి చేస్తానని అజయ్ యాదవ్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కృషి ఫలితంగానే నేడు ఈ నిధులు మంజూరు అయ్యాయని అన్నారు.

రా చెరువు రూ.5 కోట్లు
సుద్దకుంట రూ.3 కోట్లు
అల్మాస్ కుంటా రూ.2.50 కోట్లు.

గతంలో చెరువులకు ఉరి!
నేడు పచ్చదనంతో జలాశయాలకు ఊపిరి.

గత పాలనలో బోడుప్పల్ కార్పొరేషన్ చెరువులకు ఉరేసేలా పాలకుల తీరు ఉండే కానీ మేయర్ గా తోటకూర అజయ్ యాదవ్ భాద్యతలు స్వీకరించిన వెంటనే చెరువులకు ప్రాణం పోసేందుకు శ్రమించి కార్యదీక్షతో ముందుకు సాగి అధికారులను పదే పదే కలుస్తూ నిధులు మంజూరు కావడంలో మేయర్ అజయ్ యాదవ్ కీలక భూమిక పోషించారు.నాడు వాళ్ళు చెరువులతో రాజకీయాలు చేశారు.మేము చెరువులకు ఊపిరి పోసి జలాశయాలకు పూనర్జీవనం అందిస్తున్నామని అన్నారు.మొదటి దశ పనులు పూర్తి కాగానే మిగిలిన పనులను కూడా పూర్తి చేస్తామని తెలిపారు.

రా చెరువు రూ.5 కోట్లు
సుద్దకుంట రూ.3 కోట్లు
అల్మాస్ కుంటా రూ.2.50 కోట్లు

## ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యుల ఎన్నిక

**సూర్యాపేట, విశాల భారతి**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం( ఐద్వా ) రాష్ట్ర మహాసభలు అక్టోబర్ 21,22,23 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగాయి. సూర్యాపేట జిల్లా నుండి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న మద్దెల జ్యోతి, జిల్లా కోశాధికారిగా పనిచేస్తున్న మేకన బోయిన సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్న జూలకంటి విజయలక్ష్మి లను రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జ్యోతి, సైదమ్మ, విజయలక్ష్మిమాట్లాడుతూ ఐద్వాను బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

## గాదరి కిషోర్ నోరు అదుపులో పెట్టుకోవాలి

- కిషోర్ తన స్థాయిని మించి మాట్లాడుతున్నాడు
- కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి పైన మాట్లాడే అర్హత గాదరి కిషోర్ కు ఉందా?



**నూతనకల్, విశాలభారతి:**

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి నూతనకల్ మండల కేంద్రంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నల్లగొండ జిల్లాతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో ముందంజలో ఉంటున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతున్న భాషను సరి చేసుకోవాలని లేకపోతే ప్రజలు నల్లగొండ జిల్లాలో తిరగనివ్వరని అన్నారు. ప్రజాస్వామిక బద్ధంగా 2023 లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తుంగతుర్తి నియోజకవర్గం లో భారీ ఓటమి చెందిన గాదరి కిషోర్ ఏం మాట్లాడుతున్నారో అర్థం కాని పరిస్థితిలో ఉన్నాడని ఆయన భాష మార్చుకోకపోతే తగిన బుద్ధి చెప్పక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు కట్ట మల్లారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు తో నకనూరి సైదులు గౌడ్ తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఝాన్సీ రెడ్డిని పరామర్శించిన వర్కింగ్ జర్నలిస్టులు

**తొర్రూరు, విశాలభారతి:**

ఇటీవల షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో స్టేజ్ కూలిన ప్రమాదంలో గాయపడి ట్రీట్మెంట్ చేయించుకుంటున్న పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమాండ్ల మండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డిని మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో వర్కింగ్ జర్నలిస్టులు న్యూస్ ఇండియా రిపోర్టర్ దుర్సోజు వీరాంజనేయులు, క్యూ న్యూస్ రిపోర్టర్ వేల్పుల మహేష్, వార్త ప్రభ రిపోర్టర్ పంతం సురేందర్, అక్షర విజేత రిపోర్టర్ పల్లె దేవేందర్, అమ్మ న్యూస్ రిపోర్టర్ ఏల్పుకొండ రమేష్, హైదరాబాదులోని ఆమె స్వగృహంలో కలిసి, ఝాన్సీరెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా, సంఘటన జరిగిన విధానాన్ని ఆమె ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, నెల రోజుల తర్వాత తిరిగి మళ్లీ ప్రజాక్షేత్రంలోకి వస్తానని, అప్పటివరకు ఎవరు అధైర్యపడవలసిన పని లేదన్నారు. డాక్టర్ల సలహా మేరకే తను హైదరాబాదులో తన నివాసం వద్ద విశ్రాంతి తీసుకుంటున్నానని, తెలిపారు. ఎన్ని బాధలు ఎన్ని కష్టాలు వచ్చినా పాలకుర్తి నియోజకవర్గ ప్రజల రుణాన్ని తప్పకుండా తీర్చుకుంటానని ఆ దేవుడు ఆశీస్సులతో త్వరలోనే ఆరోగ్యం కుదుటపడి నియోజకవర్గానికి వస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.



## దీపావళి మెగా వాలీబాల్ టోర్నీ

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా పోస్టర్ విడుదల

**పినపాక, విశాలభారతి:**

దీపావళి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పినపాక మండలం గోపాలరావు పేట గ్రామంలో టిపీవైసీ సోషల్ మీడియా కో కన్వీనర్ అచ్చ నవీన్, పులుగుజ్జు జంపయ్య నేతృత్వంలో ఈనెల 26వ తేదీ నుండి నిర్వహించే దీపావళి మెగా వాలీబాల్ టోర్నీ సంబంధించిన పోస్టర్ను స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రజాభవన్ లో విడుదల చేశారు. వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న గోపాలరావుపేట యువతను ఎమ్మెల్యే పాయం ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం, పులుగుజ్జు సాంబశివరావు, అంకతి సమ్మయ్య, సారయ్య, అచ్చా మధు, మార్త మనోజ్, పసల రాము, అచ్చ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మృతి చెందిన తోటి మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సహాయం

- ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు

**సూర్యాపేట, విశాల భారతి**

అనునిత్యం తమతో కలసి పనిచేసి, తమనుండి అకస్మాత్తుగా దూరం కావడం చాలా బాధాకరమని సూర్యాపేట పట్టణానికి చెందిన చేపూరి పరిపూర్ణాచారి (51) మరణం తమకు తీరనిలోటని సూర్యాపేట ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రాందేని ఆదినారాయణ అన్నారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని 32 వ వార్డు లోని మృతుని నివాసం వద్ద ఆర్థిక సాయం అందజేసిన అనంతరం అధ్యక్షుడు రాందేని ఆదినారాయణ ఆయన మాట్లాడుతూ... ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన చేపూరి పరిపూర్ణాచారిది నిరుపేద కుటుంబం కావడంతో ఆ కుటుంబానికి సూర్యాపేట ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు, మెకానిక్ లు అందరూ కలసి ఒక లక్ష అరవై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. మెకానిక్ లు అంతా ఐక్యంగా ఉండి అసోసియేషన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని పిలువునిచ్చారు. అసోసియేషన్లో ఎవరికైనా ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు తోటి మెకానికులు తోచినంత సహాయం చేసి ఆర్థికంగా బాధిత కుటుంబానికి అండగా నిలబడి సమాజంలో ఆదర్శంగా ఉండాలన్నారు. అసోసియేషన్ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, మెకానిక్ లు అనే తేడా లేకుండా అందరం ఒక కుటుంబంలా కలిసి మెలిసి ఉండాలన్నారు. అనంతరం పరిపూర్ణాచారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రాందేని ఆదినారాయణ, ఉపాధ్యక్షుడు అక్బర్, ప్రదాన కార్యదర్శి పల్స మహేష్, కోశాధికారి అనిల్, గౌరవ సలహాదారులు యూసుఫ్, రాయపాటి శ్రీను, కుంచారపు నాగిరెడ్డి, బంధనాదం రాజు, మృతుని కుటుంబ సభ్యులు ప్రమీల, ప్రసన్న, సాయి బ్రహ్మచారి, ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు, కార్యవర్గసభ్యులు, తోటి ట్రాక్టర్ మెకానిక్ లు తదితరులు పాల్గొన్నారు.

## గాదరి కిషోర్ నోరు అదుపులో పెట్టుకోవాలి

**జాజిరెడ్డిగూడెం, విశాలభారతి:**



తుంగతుర్తి బిఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి పైన చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, వెంటనే మంత్రికి బహిరంగ క్షమాపణ లు చెప్పాలని రేఖ ఫౌండేషన్ చైర్మన్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభిమాన నాయకురాలు బోయపల్లి రేఖ అన్నారు.ఈ సందర్భంగా గురువారం రేఖ మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాజకీయాల్లో ఎంతోమందిని నాయకులను తయారు చేసిన గొప్ప వ్యక్తిని మాజీ ఎమ్మెల్యే తమ స్థాయిని మరిచి అనుచిత వ్యాఖ్యలు చెయడం సరి కాదన్నారు. మాజీ ఎమ్మెల్యే అక్రమంగా సంపాదించిన ఆస్తులతో అహంకారమైన వైఖరిని అవలంబిస్తూ ఇష్టానుసారంగా మాట్లాడితే పెద్ద నాయకులం అనుకోవడం ఆయన అజ్ఞానానికి పరాకాష్ట అన్నారు. మంత్రి కోమటిరెడ్డిపై మాట్లాడేటప్పుడు నోరు అందుబాటులో పెట్టుకోవాలని నోరు ఉంది కదా అని ఏది పడితే అది మాట్లాడితే అంతకు అంత బుద్ధి చెప్పక తప్పదన్నారు. ప్రజా సేవలో నిమగ్నమై తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవి త్యాగం చేసి ప్రజల అభివృద్ధి కోసం ముందుకు వెళుతున్న మంత్రి కోమటిరెడ్డి పై బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని దారంగి క్షమాపణలు చెప్పకపోతే ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు.



## అధిక ధరలను వెంటనే తగ్గించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోలిశెట్టి యాదగిరి రావు

**నూతనకల్, విశాలభారతి:**

దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా నూతనకల్ తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు చర్యలు చేపట్టడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం గోరంగా వైఫైల్యం చెందిందని విమర్శించారు. పెరిగిన ధరలతోపేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధరల భారం ప్రజలపై పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ ఆహార సంస్థలో మొలుగుతున్న బియ్యం, గోధుమలు తదితర వస్తువులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. బ్లాక్ మార్కెట్ లో నిలువ ఉంచిన నిత్యవసర వస్తువులను వెలికి తీసి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుపులుసు సత్యం, మండల కమిటీ సభ్యులు బోజ్జా శీను, అల్లిపురం సంజీవరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, తోట్ల లింగయ్య, పులసరి వెంకట ముత్యం, రవి, శ్రీను, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వైద్య శిబిరం

**ఆర్మూర్, విశాల భారతి**

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్య అధికారి డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు అయోడిన్ ఉప్పు, పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. స్థానిక దంత వైద్యులు నిఖిల్ కుమార్ విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందిపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది దేవన్న, భాస్కర్, వనజ, జ్యోతి, ఆశా వర్కర్లు లత, సుజాత, లలిత, ఉమ, రాజ్యలక్ష్మి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రాజ్ కుమార్, హెచ్ ఓ డీ లు కిషోర్, లావణ్య, లక్ష్మణ శాస్త్రి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఆర్థిక సహాయాన్ని అందజేత

- బబ్బూరి శ్రీకాంత్ గౌడ్

**దేవరుప్పల, విశాల భారతి**



దేవరుప్పుల మండలం పెద్దమడూర్ పేద బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్న బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ మరో మారు తన మానవత్వం చాటుకున్నారు. ఇందులో భాగంగానే పెద్దమడూరు గ్రామానికి చెందిన దూడల సోమయ్య గుండెపోటుతో నాలుగు రోజుల క్రితం మరణించగా గురువారం బాధిత కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించి బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ తరుపున పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని, చిన్న వయసులో సోమయ్య మరణించడం అత్యంత విషాదకరమని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బండారి రాములు, బబ్బురి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పానుగంటి గిరి, మాజీ ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేష్, పార్టీ నాయకులు నారెడ్డి సంజీవరెడ్డి, శ్యామల సుధాకర్ రెడ్డి, కారుపోతుల సత్తయ్య, కారుపోతుల సోమయ్య, పోచంపల్లి కొండయ్య, గనుపాక శ్రీను, బబ్బూరి శ్రీను, పార్టీ యువజన నాయకులు చంద్రగిరి సంపత్, దండేబోయిన కుమార్, మానుపాటి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
25.10.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
5
GENERAL NEWS



# గాదరి కిషోర్ దిష్టిబొమ్మ దహనం

**శాలిగౌరారం, విశాలభారతి:**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ దిష్టిబొమ్మను గురువారం మండల కేంద్రంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అన్నబోయిన సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మాట్లాడడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా చేసిన గాదరి కిషోర్ కుమార్ సభ్య సమాజం తలదించుకునే విధంగా ఆయన మాటలు ఉన్నాయని ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే నల్లగొండ జిల్లాలోని ప్రజలు తగిన బుద్ధి చెపుతారని ,ఆయన నోరును అదుపులో పెట్టుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొమురయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గూని వెంకటయ్య ,ఎస్సి సెల్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్ర చైతన్య రాజు, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు బోడ అరుణ్, ఇంతియాజ్ అమ్మద్, నోముల జనార్ధన్, భూపతి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# సోమనర్సమ్మ కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి

**దేవరుప్పుల, విశాల భారతి**

దేవరుప్పుల మండలం, ధర్మపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పోతుగంటి యాదగిరి తల్లి పోతుగంటి సోమనర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం రాష్ట్ర మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి ఇంటికి వెళ్ళి మృతుని చిత్రపటానికి పూలు చల్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మండల, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



# ప్రభుత్వ డివిజనల్ కార్యాలయలం మంజూరు చేయండి

**ఆమనగల్లు, విశాల భారతి :**

నాలుగు మండలాకు ప్రధాన కూడలిగా ఉన్న ఆమనగల్లు మండల కేంద్రంలో ప్రధాన ప్రభుత్వ డివిజనల్ కార్యాలయలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గురువారం కేఎన్ఆర్ సేవాదళం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల ప్రజలు ఆర్డీఓ కార్యాలయ సేవలకు కందుకూరుకు వెళ్తుండగా మాడ్గుల మండల ప్రజలు ఇబ్రహీంపట్నంకు వెళ్తున్నారని, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సేవలకు ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల ప్రజలు మహేశ్వరంకు మాడ్గుల మండల ప్రజలు ఇబ్రహీంపట్నంకు వెళ్తున్నట్లు, సబ్ ట్రెజరరీ కార్యాలయ సేవలకు ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలాల ప్రజలు కల్వకుర్తికి వెళ్తున్నరాని ఎమ్మెల్యే కు వివరించారు. పోలీసు ఏసిపి కార్యాలయానికై ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల ప్రజలు షాద్నగర్కు వెళ్తుండగా మాడ్గుల మండల ప్రజలు ఇబ్రహీంపట్నంకు వెళ్తున్నారు. ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అనువైన స్థలం అందుబాటులో ఉందని కావున నాలుగు మండలాల ప్రజల ఇబ్బందులను గుర్తించి నాలుగు మండలాల ప్రధాన కూడలి అయిన ఆమనగల్లు మండల కేంద్రంలో ప్రభుత్వ డివిజనల్ కార్యాలయ మంజూరుకు చర్యలు చేపట్టాలని కోరినట్లు సేవాదళం అధ్యక్షులు మెకానిక్ బాబా తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో మాజీ వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి, విజయ్ రాథోడ్, రవీందర్ పాల్గొన్నారు.

# ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా మస్కు అరుణ

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**



భద్రాద్రి కొత్తగూడెం పట్టణంలో ఈ నెల 21 నుండి 23 వరకు జరిగిన అఖిల భారత మహిళ సంఘం (ఐద్వా) రాష్ట్ర మహాసభల లో రాష్ట కమిటి సభ్యులను నియమించారు. ఆ కమిటీ సభ్యురాలిగా యాచారం మండలంలోని చింతుళ్ళ గ్రామానికి చెందిన మస్కు అరుణ ను ఎంపిక చేసారు. ఈ సందర్భంగా మస్కు అరుణ మాట్లాడుతూ... మహిళలు అనేక రంగాల్లో రాణిస్తున్నారనీ, అయినా వారు వివక్ష ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు, దౌర్జన్యాలు పెరుగుతున్నాయన్నారు. వారిపై జరుగుతున్న హింసను అరికట్టటంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలో మహిళలపై లైంగిక వేధింపులు పెరిగాయన్నారు.2014 ముందు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ధరలు పెంచుతోందంటూ గగ్గోలు పెట్టి అధికారంలోకి వచ్చిన బీజేపీ అన్ని నిత్యవసర వస్తువుల ధరలను పెంచి సామాన్యుడికి అందుబాటులో లేకుండా చేసిందని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన మోడీ.. ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటీకరించారని విమర్శించారు.

## రాష్ట్రస్థాయి థైక్వాండో పోటీలకు ప్రభుత్వ కళాశాల విద్యార్థి

**కూకట్ పల్లి,విశాలభారతి:**



రాష్ట్ర స్థాయి థైక్వాండో పోటీలకు జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి గోపీచంద్ ఎంపిక అయ్యాడు.ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న ఆయన జిల్లాస్థాయి లో మొదటి స్థానం లో ఉన్న గోపిచంద్,బుధవారం జెబిఎల్ స్పోర్ట్స్ అకాడమీ నాగోల్ బండ్లగూడ లో జరిగిన పోటీలలో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడు.కళాశాల ప్రిన్సిపల్ బి వెంకటయ్య అధ్యాపకులు ఫిజికల్ డైరెక్టర్ గోపిచంద్ ను అభినందించారు.

# అభివృద్ధి ఫలాలు అందరికి అందేందుకు భాగస్వాములు కావాలి

- రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**సూర్యాపేట, విశాల భారతి**



అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి అందేందుకు, తద్వారా మెరుగైన జీవితాలను అందించేందుకు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. గురువారం అయన సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొన్నారు. జిల్లాకు వచ్చిన గవర్నర్ కు ముందుగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, అధికారులు ఘన స్వాగతం పలికారు. ముందుగా రాష్ట్ర గవర్నర్ సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. ముఖ్యంగా 2021లో 73 శాతం ఉన్న రక్తహీనత 2024 నాటికి 21 శాతానికి తీసుకురావడం అభినందనీయమని, ఇందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను పూర్తి వివరాలతో సమర్పిస్తే రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలలో రక్తహీనత నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న 475 గ్రామపంచాయతీలు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించడం సంతోషమని, స్వచ్ఛభారత్ అనేది ఒక కార్యక్రమం కాదని, ఇదొక ఉద్యమమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయాలని, ప్రత్యేకించి సూర్యాపేట లాంటి జిల్లాలోని ప్రజలను దారిద్రరేఖ నుండి పైకి తీసుకువచ్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, రచయితలు, కళాకారులు అందర్నీ భాగస్వాములు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. సూర్యపేట జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలు బాగున్నాయని, భవిష్యత్తు అభివృద్ధి మహిళా సాధికారత పై ఆధారపడి ఉందని, ఈ విషయం తాను కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శన సందర్భంగా సహాయక మహిళలు వారు తయారు చేసిన చేతి వృత్తుల ప్రదర్శనలో గుర్తించానని చెప్పారు. దేశంలోని ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయితే వికసిత్ భారత్ సాధ్యమన్నారు. సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యం, విద్య రంగాలను పరిశీలిస్తే మెరుగైన స్థానంలో ఉన్నాయని, ప్రత్యేకించి విద్యలో 2024లో పదో తరగతిలో 96.91% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. 2047 నాటికి ఇండియా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి వికసిత్ భారత్ కావాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తక్కువ వ్యవదిలోనే దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, తలసరి ఆదాయంలో సైతం ముందున్న రాష్ట్రంగా ముందుకు వెళుతున్నదని, ప్రత్యేకించి ఐటి, సాఫ్ట్ వేర్, ఫార్మా ,సైన్స్ రంగాలలో తెలంగాణ దేశంలోనే కాకుండా, ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నదని, వ్యవసాయంలో సైతం ముందుందని, 28 వేల కోట్ల రూపాయల బడ్జెట్ ను వ్యవసాయానికి కేటించడం జరిగిందని, ప్రతి సంవత్సరం ఆరు లక్షల నూతన ఆయకట్టును సృష్టించి వచ్చే ఐదేళ్లలో 30 లక్షల ఎకరాల నూతన ఆయకట్టు కల్పించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రైతులు పండించిన ధాన్యానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అదనంగా 500 రూపాయల బోనస్ ను సన్నధాన్యానికి ఇస్తున్నామని, దేశంలోనే అత్యధిక ధాన్యాన్ని పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, ఈ వానాకాలం 150 లక్షల మెట్ టన్నుల వరి ధాన్యం రాష్ట్రంలో పండించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో సూర్యాపేట జిల్లాను రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా చేయాలని తమ లక్ష్యమని, రైతుల పండించిన ధాన్యం సేకరించేందుకు 20వేల కోట్ల రూపాయలను అడ్వాన్స్ గా ఉంచడం జరిగిందని, సూర్యాపేట జిల్లాలో నీటిపారుదల సౌకర్యం కింద ఆరు లక్షల 16 వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతున్నదని, జిల్లాలో ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు రావాలన్నది తమ లక్ష్యమని తెలిపారు. సూర్యాపేటకు సంస్కృతి, సంప్రదాయాల పరంగా, చరిత్రపరంగా ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పేరిణి రాజ్ కుమార్, వాలీబాల్ ప్లేయర్ సుధాకర్ రెడ్డి, నేషనల్ కబడ్డీ ప్లేయర్ రవీందర్ రెడ్డి , జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు గ్రహీత మధుసూదన్ రావు, విద్యారంగంలో కృషి చేసిన వెంకటేశ్వర్లు ,కాటుకూరి చంద్రారెడ్డి, తూము శ్రీనివాస రావు, వీర మహాదేవ్, ఉమారాణి పంచాయతీ కార్యదర్శి ,కొత్త భద్రయ్య చారి, షేక్ ముస్తఫా ,డాక్టర్ ఆనంద్, డాక్టర్ నందగోపాల్, అడ్వకేట్ శశిధర్, ప్రొగ్రెసివ్ ఫార్మర్ శేషు కుమార్, ఉత్తమ వ్యవసాయ జర్నలిస్టు ఎం గోపయ్య ,కవి పెద్దిరెడ్డి గణేష్ ,థియేటర్ ఆర్టిస్టు వేముల వెంకటేశ్వర్లు, షీలా అవలీల, కవి, ఉపాధ్యాయుడు, రచయిత జి. వెంకటేశ్వర్లు, సిమెంటు ఇండస్ట్రీ డివిఎస్సార్ రాఘవరావు, వేముల నాగరాజు ,కెమికల్ ఇంజనీర్ రమేష్ బాబు, సాగర్ సిమెంట్ రమణమూర్తి, అంతర్జాతీయ చెస్ క్రీడాకారులు దివ్య భవాని, ఎడవల్లి అనిల్ కుమార్ తదితరులు మాట్లాడారు. కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, జాయింట్ సెక్రెటరీ భవాని శంకర్ ,జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, హుజూర్నగర్ మున్సిపల్ చైర్పర్సన్ గెల్లి అర్చన ,సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ,తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ అనసూయ, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.







# విశాల భారతి కథనాలకు స్పందన

- హయత్ నగర్ సర్కిల్-3, బి.ఎస్. రెడ్డి, డివిజన్లో అక్రమ నిర్మాణాలను సీజ్ చేసిన జి.హెచ్.ఎం.సి. అధికారులు అక్రమ నిర్మాణాలను నిర్మిస్తే చట్టం తన పని తాను చేస్తుంది. హయత్ నగర్ సర్కిల్ -3 డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఏసిపి

**ఎల్బీనగర్ విశాల భారతి:**

ఎల్బీనగర్ జోన్ జి.హెచ్.ఎం.సి. పరిధిలో అక్రమ నిర్మాణాలపై విశాల భారతి దిన పత్రికలో చాలా వరుస కథనాలు ప్రచురించడం జరిగింది.. అక్రమ నిర్మాణాలపై కథనాలపై హయత్ నగర్ సర్కిల్ 3 టౌన్ ప్లానింగ్ అధికారులు ఎట్టకేలకు స్పందించిన జి.హెచ్. ఎం.సి హయత్ నగర్ సర్కిల్ 3, బి.ఎస్. రెడ్డి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ప్రభుత్వ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా తమ ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలను నిర్మిస్తున్నారు కొందరు.అక్రమ నిర్మాణాలపై పలు ఫిర్యాదుల నేపథ్యంలో జి.హెచ్. ఎం.సి. అధికారులు అక్రమ నిర్మాణాలపై స్పెషల్ డ్రైవ్ చేసి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భవనాలను జి.హెచ్.ఎం.సి., హయత్ నగర్ సర్కిల్ 3 టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది, పోలీస్ బందోబస్తు సహాయంతో అక్రమ నిర్మాణాలను సీజ్ చేసారు.. ప్రజావాణి, ఇతర ఫిర్యాదుల నేపథ్యంలో అక్రమ నిర్మాణాలపై దర్యాప్తు చేసి అక్రమ నిర్మాణాలను సీజ్ చేయడం జరిగిందని, అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తే చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని జిహెచ్ఎంసి అధికారులు అన్నారు.

# ప్రభుత్వ పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈటెల రాజేందర్, చామకూర మల్లారెడ్డి, మేయర్ తోటకూర అజయ్ యాదవ్, సింగిరెడ్డి పద్మారెడ్డి .

**బోడుప్పల్ ,విశాలభారతి:**



బోడుప్పల్ మున్సిపల్ కోర్పోరేషన్ పరిధిలోని చెంగిచెర్ల లో టెక్నిప్ ఎఫ్ఎంసి సంస్థ సహకారంతో నూతనంగా నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన సముదాయము ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి,బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మా రెడ్డి బింగి జంగయ్య యాదవ్ ,కొత్త లక్ష్మీ రవి గౌడ్ ,కొత్త చందర్ గౌడ్ సామల పవన్ రెడ్డి ,కుంభం కిరణ్ కుమార్ రెడ్డి టెక్నిప్ ఎఫ్ఎంసీ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. పేద విద్యా వికాసం కోసం టెక్నిప్ సంస్థ ఆత్యాధునిక సౌకర్యాలతో తరగతి గదులు నిర్మించి ఎనలేని కృషి చేస్తుందని, అభినందిస్తూ దిన దిన అభివృద్ధి చెందుతున్న చెంగిచెర్ల పరిసర ప్రాంత విద్యార్థులకు పాఠశాల ఎంతో ఉపయోగపడుతుందని పలువురు ముఖ్య అతిథులు అన్నారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ టిఆర్ఎస్ నాయకులు,బిజెపి నాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
25.10.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## బాలానగర్ సీఐ కి శుభాకాంక్షలు



కూకట్ పల్లి,విశాలభారతి:

బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా పదవి భాధ్యతలు చేపట్టిన టి. నరసింహా రాజు ను హెచ్.ఎ.ల్, ఐ.యన్.టి.యు.సి యూనియన్ ప్రధానకార్యదర్శి కర్కనాగరాజ్ ఆధ్వర్యంలో బీహెచ్ఈఎల్ ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలబోకేతో శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఐ.యన్.టి.యు.సి వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటపతి,డిప్యూటీ జనరల్ సెక్రటరీ పోలేపల్లి శ్రీకాంత్,హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ కోశాధికారి కుతాడి కృష్ణా, ఆర్గనైసింగ్ సీక్రెటరీ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ**

కల్వకుర్తి, విశాల భారతి

కల్వకుర్తి, ఊరుకొండ, వెల్దండ మండలాల సీపీఐ కల్వకుర్తి ఏరియా కమిటీ మహాసభ పట్టణంలో విద్యానగర్లోని యుటిఎఫ్ భవనంలో కల్వకుర్తి, ఊరకొండ, వెల్దండ మండలాల సిపిఐ కల్వకుర్తి ఏరియా కమిటీ మహాసభను గురువారం ఘనంగా నిర్వహించారు. మహాసభ సందర్భంగా విద్యానగర్లోని సిపిఎం కార్యాలయం ముందు పార్టీ సీనియర్ నాయకులు చిలుక బాల్రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య వక్తగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ హాజరై ప్రసంగించారు. సిపిఎం పార్టీ గ్రామస్థాయి నుండి ఆల్ ఇండియా కమిటీ వరకు మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహాసభల ద్వారా పార్టీ నిర్మాణం పటిష్ట పరచుకొని ప్రజా సమస్యలపై రాబోయే రోజుల్లో బలమైన ఉద్యమాలు నిర్మించడానికి కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం గడుస్తున్నదని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్నీ అమలు చేయాలని ముఖ్యంగా 6 గ్యారంటీలు అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని పొందాలని ఆయన అన్నారు. రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు అందరికీ మాఫీ కాలేదని, వివిధ కారణాలతో పెండింగ్లో ఉన్నాయని అదేవిధంగా రైతు భరోసా ద్వారా ఎకరాకు రూ.15వేలు ఇస్తామన్న వాగ్దానం.. రెండు పంటల కాలం గడుస్తున్న నేటికీ అది ఆచరణలో అమలు కాలేదని అన్నారు. వివిధ పట్టణాల్లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అసంపూర్తిగా ఉన్నాయని, మిగిలిన పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు, సీ.ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు ఏపీ. మల్లయ్య, పరశురాములు, బి. బాలస్వామి, పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, సిఐటియు నాయకులు బి. శ్రీనివాసులు, జి. గున్నమ్మ, రామకృష్ణ, తాండ్ర శ్రీను, లకుపతి నాయక్, పరమేష్, సాయిలు, వరప్రసాద్, తిరుపతయ్య, ఎల్. బక్కయ్య, ప్రకాష్, పద్మ, భాగ్యలక్ష్మి, రఫీకా సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.





## గ్రామాలను మోడల్ గా అభివృద్ధి చేసే బాధ్యత ఎంపిడిఓలదే

- పరిశుభ్రతే ప్రధాన ధ్యేయంగా మండల అభివృద్ధి అధికారులు పనిచేయాలి
- బహిరంగ విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి
- ఎంపీడీవోలతో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక సమీక్ష సమావేశం

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:

ఆదిభట్ల మున్సిపాలిటీలోని కొంగరకలాన్ జిల్లా సమీకృత కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ కె. శశాంక మండల అభివృద్ధి అధికారులతో వ్యక్తిగత గృహ మరుగుదొడ్లు, కమ్యూనిటీ శానిటరీ సముదాయాలు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, గ్రేవాటర్ మేనేజ్ మెంట్, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా కడుతున్న ఇండ్లకు ఐఎచ్ఎచ్ఎల్ఎస్ మంజూరు ద్వారా అన్ని అర్హత కలిగిన హౌస్ హోల్డ్ లకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏదైన స్కీమ్ ద్వారా ఇంతక ముందే మంజూరు చేసి ఉంటే అలాంటి అబ్ధిదారులకు ఐఎచ్ఎచ్ఎల్ మంజూరు చేయరాదని తెలిపారు. వ్యక్తిగత గృహ మరుగుదొడ్డి ఉపయోగంలో ఉండాలని, అదే విధంగా వాటిని ఉపయోగించుకునేలా చూడాలని తెలిపారు. సింగిల్ పిట్ టాయిలెట్లను ట్విన్ పిట్ టాయిలెట్లుగా మార్చాలన్నారు. అన్ని సెప్టిక్ ట్యాంక్ టాయిలెట్లు సమీపంలోని ఎఫ్ఎస్టిపి కి అనుసంధానం చేసి సురక్షితమైన వాతావరణం అందుబాటులోకి తీసుకు రావాలని తెలిపారు. గ్రామంలోని ఎటువంటి బహిరంగ విసర్జన చేయకుండా ఉండటానికి బహిరంగ విసర్జన రహిత గ్రామాన్ని తీర్చిదిద్దాలని, వాటికి పూర్తి బాధ్యత మండల అభివృద్ధి అధికారులే చొరవ చూపాలన్నారు.కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లు కట్టడానికి మండలంలో, రెసిడెన్సీషియల్ స్కూల్, టూరిస్టు ప్రాంతాల్లో, బస్టాండ్ లో, దేవాలయాల దగ్గర,ఆసుపత్రి ఆవరణలో, మార్కెట్ పరిసర ప్రాంతాలో జనసంద్రం ఎక్కువగా ఉన్న చోట కట్టే విధంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అంతే కాకుండ షాప్, బాతింగ్, బేబి ఫీడింగ్ వంటి అవసరాలను కూడా కమ్యూనిటి సర్వీసెస్ సెల్ అందుబాటులోకి తీసుకురావచ్చని తెలిపారు. ఈ అవకాశాలను అన్ని విధాలుగా వినియోగించుకోవాలన్ని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ జిల్లా పరిధిలో 2 యూనిట్లను లేదా ఇంకా ఎక్కువ అయిన ఏర్పాటు చేసుకోని మండలాల నుండి ప్లాస్టిక్ వ్యర్థాలను యూనిటికి పంపించి వాటిని క్లీనింగ్ చేయాడానికి, ముక్కలు చేయడానికి సరైన మెషినరీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రే వాటర్ మేనేజ్ మెంట్ లో భాగంగా అన్ని గ్రామాల్లో కమ్యూనిటీ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో నీరు నిల్వ ఉండకుండా చూస్తూ, నీరు ప్రవహించే గ్రామాలను గుర్తించి వాటి పైన ప్రత్యేక చర్య తీసుకోవాలన్నారు. కమ్యూనిటీ సోక్‌పిట్‌లను అన్ని ప్రభుత్వ భవనాల్లో నిర్మించాలన్నారు. అంతే కాకుండా ప్రతి గ్రామానికి కనీసంగా కనీసం 5 చొప్పున ఏర్పాటు చేయడానికి సిద్ధం కావాలన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించి కొత్త గ్రామాలన్నింటిలో సెగ్రిగేషన్ షెడ్లు నిర్మించాలని, సాధ్యమైన చోట ఘన వ్యర్థాల నిర్వహణ షెడ్లను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని గృహాల నుండి పొడి చెత్త, తడి చెత్త వేరు చేయబడిన వ్యర్థాలను సేకరించేలా ప్రత్యేక చర్యలు చేపడుతూ సెగ్రిగేషన్ షెడ్లను వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. వనమహోత్సవంలో భాగంగా ఇప్పటికే నాటిన అవెన్యూ, బ్లాక్ మొక్కలను సంరక్షించుకోవడానికి సరిపడినంత నీరు అందించే విధంగా వాటర్ ట్యాంకులను అందుబాటులోకి తీసుకోని, ప్రతి మొక్కను కాపాడే దిశగా కార్యచరణ చేపట్టాలన్నారు. ప్రతి మండలంలో 3 నుండి 5 గ్రామాలను అధికారులు ఎంపిక చేసుకోని ప్రత్యేక శ్రద్ధ, దత్తత వంటి చర్యలు చేపడుతూ గ్రామాలను మోడల్ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ మోడల్ గ్రామ పంచాయతీ లను తయారు చేయడానికి ముందుగా మండల అభివృద్ధి అధికారులు ముందడుగు వేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, డిఆర్డిఓ శ్రీలత, జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌మోహన్, సిపిఓ సౌమ్య , మండల అభివృద్ధి అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సమావేశంలో కోఆర్డినేటర్లు

చిగురుమామిడి, విశాల భారతి:

హైదరాబాద్లోని గాంధీభవన్ లో గురువారం జరిగిన సోషల్ మీడియా సమావేశంలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని 7మండలాల సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ హాజరైనట్టు బోయిని వేణుగోపాల్ చెప్పారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లడంలో సోషల్ మీడియా కన్వీనర్లు సైనికుల్లా పనిచేయాలని తెలిపినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను సోషల్ మీడియా కన్వీనర్లు తిప్పి కొట్టాలని, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ఎమోషన్లు వారు తెలిపినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ కు వెళ్లే దారిలో శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానానికి వెళ్లి దర్శనం చేసుకుని రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ పైన హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల పైన కొమురవెల్లి మల్లన్న స్వామి ఆశీర్వాదాలు ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు బోయిని వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ బోయిని వేణుగోపాల్,అక్కన్నపేట సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంగ రాకేష్, సైదాపూర్ మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ అజయ్ కుమార్ గౌడ్ తాళ్లపల్లి, భీమదేవరపల్లి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కన్నబోయిన రమేష్, అనుముల నాగరాజ్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి సేవ చేయడం సంతృప్తినిస్తుంది

- పసుపులేటి సరస్వతమ్మ ఫౌండేషన్ ట్రస్ట్
- కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉంటాం

విశాలభారతి,ఆంధ్రప్రదేశ్:

పసుపులేటి సరస్వతమ్మ ఫౌండేషన్ ట్రస్ట్ ఈ పేరు వినగానే మొదటగా గుర్తొచ్చేది సహాయం. ఎక్కడ ఏ ఆపద వచ్చినా అక్కడ ట్రస్టు సభ్యులు ప్రత్యక్షమై తగిన సహకారం అందించడం పసుపులేటి సరస్వతి ఫౌండేషన్ అండ్ ట్రస్ట్ గొప్పదనం. తమ వద్దకు సహాయం కొరకు వచ్చిన ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా మేము వున్నాం అంటూ ఈ పసుపులేటి సరస్వతమ్మ ఫౌండేషన్ ట్రస్ట్ వారు ఆదుకుంటారు. ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి పవన్ కుమార్ ఆపదలో ఉన్న వారికి సేవ చేయడం మాకు సంతృప్తి వుంటుంది అని అంటూ ఉంటారు. తన తండ్రి మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్యని ఆదర్శంగా తీసుకోని తండ్రి నడిచిన బాటలోనే నడుస్తూ బడుగు బలహీన వర్గాలకు సేవలు అందిస్తున్న పసుపులేటి పవన్ కుమార్ ఎందరో పేదల హృదయాల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా తమ ట్రస్టును సంప్రదిస్తే వారికి అవసరమైన సాయం అందిస్తామని ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి పవన్ కుమార్ తెలియజేశారు.



## కాంగ్రెస్ పాలనపై అసత్య ప్రచారాలు చేస్తే సహించం

- ఓయూలో కిషోర్ ,భూపాల్ రెడ్డి,లింగయ్య దిష్టిబొమ్మను దహనం
- ఓయూ విద్యార్థి నాయకులు

సికింద్రాబాద్ , విశాలభారతి:

సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే కిషోర్ , భూపాల్ రెడ్డి , చిరుమర్ధి.లింగయ్యల దిష్టిబొమ్మను గురువారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఎన్ ఎస్ యు ఐ మెడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దహనం చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలనపై ఆసత్య ప్రచారం చేస్తున్నా గాదరి కిషోర్ ,కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్యలను హెచ్చరిస్తున్నామని అన్నారు. అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ కి 2018 జులై 19 భూసేకరణకు అనుమతులు ఇచ్చింది బిఆర్ఎస్ ప్రభుత్వం, ఆ సమయంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య భూసేకరణకు పూర్తి సహకరించాడు.బీఆర్ఎస్ 10 ఏళ్ల పరిపాలనలో నల్లగొండ జిల్లాలోని ప్రాజెక్టులను పట్టించుకోకుండా జిల్లాని ఆగం చేసినటువంటి దొర కుటుంబానికి వత్తాసు పలికి తుంగతుర్తి నియోజకవర్గం ప్రజల రక్తాన్ని తాగి ఇసుక మాఫియా నడిపి, ఎంతోమంది దళిత, సామాజిక ఉద్యమకారుల మీద అత్యాయత్నం చేయించి, దాడులు చేయించిన నీచమైన చరిత్ర హీనుడివి గాదరి కిషోర్ నువ్వు సిఎం పై,కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ , వేముల వీరేశం పై తప్పుడు ప్రచారాలు చెస్తే సహించేది లేదు ,వారి పై విమర్శలు చేయడం సిగ్గుచేటు, నల్లగొండ నియోజకవర్గం లో ఐదేళ్ల పరిపాలనలో ఎలాంటి అభివృద్ధి చేయక, కేవలం రంగుల ప్రపంచాన్ని చూయించి ఇప్పుడు, ఓడిపోవడంతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో నల్లగొండ అభివృద్ధిని చూసి ఓర్వలేక మాట్లాడుతున్న కంచర్ల భూపాల్ రెడ్డి నల్లగొండ అభివృద్ధిపై చర్చ సిద్ధమా అని సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు, వలిగొండ నరసింహ,కొమ్మనబోయిన సైదులు యాదవ్, పల్లపు చందు,నోముల శేష్, బోనాల నగేష్ విద్యార్థులు అభి, శంకర్, ప్రవీణ్, శివ శంకర్, దిలీప్ , మహేశ్, అశోక్ పాల్గొన్నారు.



## కేటీఆర్ ను ఘనంగా సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

ఆర్మూర్, విశాల భారతి

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అదిలాబాద్ లో జరిగే రైతు ధర్నాకు పాల్గొనేందుకు వెళ్లే క్రమంలో, ఆర్మూర్ బిఆర్ఎస్ పట్టణ నాయకులు పెర్కిట్ జాతీయ రహదారిపై ఆపి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ నాయకులకు ధైర్యంగా ఉండాలని సూచించారు. ప్రజల సమస్యలను ఎండగట్టాలని కొనియాడారు. రైతులను ఇబ్బందులకు గురి చేసే ప్రభుత్వాలు బాగుపడ్డట్లు చరిత్ర లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పూజా నరేందర్, వెల్మల్ రాజన్న, మాజీ వైస్ ఎంపీపీ గంగాధర్, యువజన నాయకులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చదువుకుంటే సహకరిస్తాం

నాచారం,విశాలభారతి:

మల్లాపూర్ డివిజన్ కి చెందిన ముగ్గురు ఎంబీబీఎస్ విద్యార్థులకు చదువులకు ఉప్పల్ ఎమ్మెల్యే మల్లాపూర్ డివిజన్ అశోక్ నగర్ కి కావ్య పట్నం మహేందర్ రెడ్డి లు ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం చేశారు. అలాగే భవాని నగర్ కి చెందిన అఖిల మరియు ఆలేటి విశ్వ రేతన్ రెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీ యాదద్రి భువనగిరి మరియు వరంగల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించడం జరిగింది.ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో చారిటబుల్ బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు ఇద్దరికీ 60 వేల చెక్కులను అలాగే ఒక్కరికీ 29 వేల ఇంటికి వెళ్లి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కటార్ల భాస్కర్ , బొదాసు నరేష్ , లక్ష్మి నారాయణ ,శ్రీశైలం యాదవ్ , దయాకర్ రెడ్డి, వాసు , ధర్మారెడ్డి , ఉస్మాన్ మరియు కాలనీ వాసులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక





## 24 గంటల్లో రికార్డ్ వ్యూస్ తో నెం.1 ప్లేస్ లో
# రాజా సాబ్ మోషన్ పోస్టర్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా టాప్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ "రాజా సాబ్" మోషన్ పోస్టర్ 24 గంటల్లో రికార్డ్ వ్యూస్ తో యూట్యూబ్ లో నెం.1 ప్లేస్ లో ట్రెండ్ అవుతోంది. నిన్న ప్రభాస్ బర్త్ డే సందర్భంగా ఈ మోషన్ పోస్టర్ రిలీజ్ చేశారు. రిలీజ్ చేసిన 24 గంటల్లో 8.3 మిలియన్ వ్యూస్ తో "రాజా సాబ్" మోషన్ పోస్టర్ కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. "రాజా సాబ్" మోషన్ పోస్టర్ లో రాజా సాబ్ క్యారెక్టర్ లో ప్రభాస్ లుక్ వైరల్ అవుతోంది. మోషన్ పోస్టర్ ను యూనిక్ గా డిజైన్ చేయడం అందరినీ ఆకట్టుకుంటోంది. "రాజా సాబ్" మోషన్ పోస్టర్ కు వస్తున్న భారీ వ్యూస్ ఈ సినిమా మీద నెలకొన్న హ్యూజ్ ఎక్స్ పెక్టేషన్స్ కు నిదర్శనంగా నిలుస్తున్నాయి. సక్సెస్ ను కేరాఫ్ గా మార్చుకున్న ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ "రాజా సాబ్" సినిమాను హై ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మిస్తోంది. టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి ఈ చిత్రాన్ని ప్రేక్షకులకు ది బెస్ట్ సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇచ్చేలా రూపొందిస్తున్నారు. "రాజా సాబ్" పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీలో వచ్చే ఏడాది ఏప్రిల్ 10న గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# ఎన్టీఆర్ ఆర్ట్స్ ' #NKR21 వైజాగ్ షెడ్యూల్ ప్రారంభం



నందమూరి కళ్యాణ్ రామ్ యాక్షన్ థ్రిల్లర్ #NKR21. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో, ముప్పా వెంకయ్య చౌదరి సమర్పణలో, అశోక్ క్రియేషన్స్, ఎన్టీ ఆర్ ఆర్ట్స్ పతాకాలపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మిస్తున్న ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. తాజాగా టీం, లీడ్ కాస్ట్ పాల్గొంటున్న కొత్త షూటింగ్ షెడ్యూల్‌ను వైజాగ్‌లో ప్రారంచింది. హైఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌తో పాటు, విజయశాంతి, శ్రీకాంత్, సాయి మంజేరకర్, యానిమల్ పృథ్వీవీరాజ్‌లతో కూడిన టాకీ పార్ట్‌ను కూడా చిత్రీకరిస్తున్నారు. సెట్ నుండి మేకర్స్ విడుదల చేసిన వర్కింగ్ స్టిల్ లో కళ్యాణ్ రామ్ ఆలోచిస్తున్నట్లు కనిపించగా, ప్రొడక్షన్ టీమ్ వారి టాస్కలు చేస్తూ కనిపించారు. 15 రోజుల పాటు సాగే ఈ షెడ్యూల్‌తో సినిమా మేజర్ పార్ట్ పూర్తవుతుంది. సోహైల్ ఖాన్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. రామ్ ప్రసాద్ డీవోపీ గా పని చేస్తుండగా, అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. శ్రీకాంత్ విస్సా స్క్రీన్ ప్లే అందిస్తున్న ఈ చిత్రానికి తమ్మిరాజు ఎడిటర్.

# 'మట్కా' సెకండ్ సింగిల్ 'తస్సాదియ్యా' సాంగ్ రిలీజ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ 'మట్కా' నవంబర్ 14 న థియేటర్లలోకి రానుంది. కరుణ కుమార్ దర్శకత్వంలో వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, SRT ఎంటర్‌టైన్ మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మించిన ఈ మూవీ టీజర్, ఫస్ట్ సింగిల్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. జివి ప్రకాష్ కుమార్ అందిస్తున్న మ్యూజిక్ మట్కాకి వన్ అఫ్ ది మేజర్ హైలెట్. తాజాగా విడుదల చేసిన సెకండ్ సింగిల్- తస్సాదియ్యా దీనికి నిదర్శనం. ఇప్పటికే ఫస్ట్ సింగిల్ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. రెట్రో బీట్స్, పవర్ ఫుల్ కంపోజిషన్ తో వచ్చిన సెకండ్ సింగిల్ తస్సాదియ్యా ఇన్స్టంట్ హిట్ అలరించింది. భాస్కరభట్ల రాసిన లిరిక్స్ వింటేజ్ టైమ్స్ లో లైఫ్ ఎసెన్స్ ని ప్రజెంట్ చేస్తోంది. మనో లైవ్లీ వోకల్స్ పదాలకు జీవం పోశాయి, రో విన్సెంట్ ELF కోయిర్ మరింత ఇంపాక్ట్ ని పెంచింది. వరుణ్ తేజ్ ఈ పాటలో ఎనర్జిటిక్ గా కనిపించారు, స్పాట్-ఆన్ స్టైలింగ్ తో అదరగొట్టారు. వరుణ్ తేజ్ డ్యాన్స్ మూమెంట్స్ కన్నులవిందుగా ఉన్నాయి. నోస్టాల్జియా అండ్ రిఫ్రెష్ వైబ్ తో పాట అదిరిపోయింది.



# వజ్రాల వేటలో తమన్నా బిజీ!

మిల్కీబ్యూటీ సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ ఫుల్ స్వింగ్లో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. స్టార్ హీరోల సరసన అవకాశాలు లేకపోయినా? తనదైన బ్రాండ్ తో కొత్త ఛాన్సులు ఒడిసి పట్టుకుంటుంది. సోలోగా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటే ప్రయత్నాలు చేస్తోంది. ఓవైపు ఇలా సినిమాలు చేస్తూనే మరోవైపు ఐటం భామగానూ దూకుడు కొనసాగిస్తోంది. ఇటీవలే స్త్రీ -2లో ఐటం పాటతో మరోసారి మెరిసింది. ప్రస్తుతం `ఓదెల-2`లో నటిస్తోంది. అలాగే `సికిందర్ కా ముక్దర్` అనే సినిమాలోనూ తమన్నా నటిస్తోంది అన్న విషయం కన్ఫమ్ అయింది. ఇంతకాలం ప్రచారంలో ఉన్న వార్త ఇప్పుడు ఖరారైంది. చోరీకి గురైన 60 కోట్ల వజ్రాలు..ఓటమిని అంగీకరించని ఇన్ స్పెక్టర్ అనే వ్యాఖ్యల్ని జోడిచింది. దీంతో ఈ కథ వజ్రాల బ్యాక్ డ్రాప్ లో సాగుతుందని తెలుస్తోంది. రహస్యం, నేరం, సంకల్పం లాంటి అంశాలతో క్రైమ్ డ్రామా నేపథ్యంలో ఈ చిత్రాన్ని నీరజ్ పాండే తెరకెక్కిస్తున్నారు. అవినాష్ తివారీ, జిమ్మీ షెర్గిల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అయితే ఈ చిత్రాన్ని థియేటర్ లో కాకుండా ఓటీటీలోనే రిలీజ్ చేస్తున్నారు. ఇలా తమన్నా సినిమాల పరంగా బిజీగానే ఉంది. అలాగే వెబ్ సిరీస్ లు కూడా చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే తెలుగు, హిందీల్లో కొన్ని వెబ్ సిరీస్ లు చేసిన అమ్మడు ప్రస్తుతం `డార్లింగ్ పార్ట్నర్స్` అనే సిరీస్ చేస్తోంది. ఇక్కడ అమ్మడు మరింత బోల్డ్ పెర్మార్మెన్స్ తో అదరగొడుతుంది. తమన్నా బ్యూటీని వెబ్ సిరీస్ లు పర్ఫెక్ట్ గా హైలైట్ చేస్తున్నాయి. సినిమాల్ని మించి ఇక్కడ మరింత ఫేమస్ అవుతుంది. అలాగే వ్యక్తిగతంగానూ అమ్మడు సాఫీగా సాగిపోతుంది. విజయ్ వర్మతో కొంత కాలంగా ప్రేమలోనూ మునిగి తేలుతోంది. ఈ విషయంలో తమన్నా కొంత ఒత్తిడిని ఎదుర్కుంటుంది. వివాహం ఎప్పుడు అంటూ తమన్నా కి రోజూ వేలల్లో పోస్టులు పాస్ అవుతున్నాయి.





# కిరణ్ అబ్బవరం "క" ట్రైలర్ రిలీజ్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా "క" ట్రైలర్ రిలీజైంది. ఈ ట్రైలర్ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ ఎలిమెంట్స్ తో ఆకట్టుకుంటోంది. ఈ సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్ తో బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో "క" సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 31న దీపావళి పండుగ సందర్భంగా తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "క" సినిమా ట్రైలర్ ఎలా ఉందో చూస్తే.... చుట్టూ కొండల మధ్య ఉన్న కృష్ణగిరి అనే అందమైన ఊరిలో పోస్ట్ మ్యాన్ గా పనిచేస్తుంటాడు అభినయ వాసుదేవ్. మధ్యాహ్నామే చీకటి పడే ఆ ఊరు భౌగోళికంగా ఎంతో ప్రత్యేకం. అక్కడ సత్యభామ అనే అందమైన అమ్మాయితో ప్రేమలో పడతాడు వాసుదేవ్. ఉత్తరాలు పంచే క్రమంలో 1979 ఏప్రిల్ 22న అభిషేక్ పేరుతో వచ్చిన ఉత్తరం వాసుదేవ్ జీవితాన్ని మలుపు తిప్పుతుంది. ఆ ఉత్తరంలో ఏముందో చెప్పమంటూ ఓ ముసుగు వ్యక్తి వాసుదేవ్ ను బెదిరిస్తాడు. ఆ ఉత్తరంలో ఏముంది ?, వాసుదేవ్ ను ఆ ముసుగు వ్యక్తి, అతని గ్యాంగ్ ఎందుకు వెంటాడుతున్నారు ? అనే అంశాలు ఆసక్తిని కలిగించాయి. ట్రైలర్ చివరలో 'జాతర మొదలుపెడదామా..' అంటూ ముసుగు వ్యక్తిగా వాసుదేవ్ రావడం సర్ ప్రైజ్ ట్విస్ట్ ఇచ్చింది. గ్రిప్పింగ్ సస్పెన్స్ యాక్షన్ థ్రిల్లర్ గా "క" సినిమా ఉండబోతున్నట్లు ట్రైలర్ తో తెలుస్తోంది. ట్రైలర్ లో హై క్వాలిటీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ ఆకట్టుకున్నాయి.

# డియర్ కృష్ణ నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్




పీఎన్ బీ సినిమాస్ బ్యానర్ పై తెరకెక్కుతున్న యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ డియర్ కృష్ణ. పీఎన్ బలరామ్ రచయితగా, నిర్మాతగా ఈ సినిమా ద్వారా పరిచయం అవుతున్నారు. ఈ కథను దినేష్ బాబు డైలాగ్స్, స్క్రీన్ ప్లే, దర్శకత్వం వహించారు. అక్షయ్ హీరోగా పరిచయం అవుతున్న డియర్ కృష్ణ చిత్రంలో ప్రేమలు చిత్రం ఫేమ్ మమిత బైజు హీరోయిన్ గా నటిస్తున్నారు. వీరితో పాటు ఐశ్వర్య కూడా హీరోయిన్ గా నటిస్తున్నారు. రియల్ ఇన్స డెంట్స్ ను ప్రేరణగా తీసుకొని పీఎన్ బలరామ్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా రాసుకున్నారు. హృదయాన్ని బరువెక్కించే ఓ విషాద సంఘటన, శ్రీకృష్ణున్నే భక్తులు ఆ భారం అంతా ఆయనపై వేశారు. డాక్టర్లే ఏం చేయలేమన్న పరిస్థితుల్లో ఓ మిరకల్ జరిగింది. ఇలాంటి అద్భుతమైన కథ ఇతివృత్తమే డియర్ కృష్ణ సినిమా సబ్జెక్ట్. నమ్మలేని నిజాలు కాదు ఎవరూ ఊహించలేని స్క్రీన్ ప్లే రాసిన ఆ భగవంతుడు శ్రీ కృష్ణుని దయతోనే ఈ సినిమా నిర్మించినట్లు నిర్మాత పీఎన్ బలరామ్ పేర్కొన్నారు. కాగా ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ సింగిల్ చిరుప్రాయం పాట లాలెట్టన్ మోహన్ లాల్ గారి చేతుల మీదగా విడుదల చేశారు. లెజెండ్రీ సింగర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం గారు పాడిన చివరి పాట ఇది. ఈ సందర్భంగా లాలెట్టన్ మోహన్ లాల్ గారు మాట్లాడుతూ : శ్రీకృష్ణుడు చేసిన ఒక మిరకిల్ పాయింట్ ఆధారంగా తీస్తున్న ఈ సినిమాలోని పాటలన్నీ అద్భుతంగా ఉంటాయి. ముఖ్యంగా ఇప్పుడు నేను రిలీజ్ చేసిన ఫస్ట్ సాంగ్ చిరుప్రాయం నా మనసును హత్తుకుంది. లెజెండ్రీ సింగర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం గారు పాడిన ఈ పాట మీ హృదయాలను కూడా హత్తుకుంటుంది. ఈ పాటలాగే సినిమా కూడా పెద్ద సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.